# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

3rd ANNIVERSARY CELEBRATIONS




పగిలిన తుంగభద్ర పైప్‌లైన్..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 24 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 266 / పేజీలు : 8 / వెల : రూ.5/-




# మా మద్దతు ఎప్పుడూ దౌత్యానికే..

- బ్రిక్స్ వేదికగా ప్రధాని మోదీ పునరుద్ఘాటన...తాము సైనిక చర్యలకు మద్దతు ఇవ్వం
- భారతదేశం దౌత్యం, చర్చలకు మద్దతు ఇస్తుంది..యుద్ధానికి కాదు..
- ప్రపంచాన్ని సరైనమార్గంలో తీసుకువెళ్లడంలో బ్రిక్స్ సానుకూలపాత్ర పోషిస్తుందన్న ఆశాభావం వ్యక్తం
- కొవిడ్ వంటి సవాళ్లను ఎదుర్కొన్నట్టుగానే.. మనం భవిష్యత్తు తరాలకు కొత్త అవకాశాలను సృష్టించగలం
- ఉగ్రవాదం, ఉగ్ర సంస్థలకు వనరులను సమకూర్చడాన్ని కట్టడి చేసే విషయంలో ద్వంద్వ ప్రమాణాలు పాటించొద్దు
- యువతను అతివాదభావజాలం వైపు మరల్చే చర్యలను అడ్డుకునే విషయంలో చురుగ్గా వ్యవహరించాలి

2లో

ప్రస్తుతం రష్యా పర్యటనలో ప్రధాని మోదీ.. ఆ దేశం ఉక్రెయిన్‌తో చేస్తోన్న యుద్ధాన్ని ఉద్దేశించి మాట్లాడారు. తాము సైనిక చర్యలకు మద్దతు ఇవ్వమని వ్యాఖ్యానించారు.

రష్యా వేదికగా జరుగుతోన్న బ్రిక్స్ సదస్సులో ప్రధాని నరేంద్రమోదీ కీలకవ్యాఖ్యలు చేశారు. భారతదేశం దౌత్యం, చర్చలకు మద్దతు ఇస్తుందని, యుద్ధానికి కాదని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా కల్లోల పరిస్థితులు, ఆర్థిక అస్థిరతలు, వాతావరణ మార్పులు, ఉగ్రవాదం వంటి పలు సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచాన్ని సరైనమార్గంలో తీసుకువెళ్లడంలో బ్రిక్స్ సానుకూలపాత్ర పోషిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. "కొవిడ్ వంటి సవాళ్లను ఎదుర్కొన్నట్టుగానే.. మనం భవిష్యత్తు తరాలకు కొత్త అవకాశాలను సృష్టించగలం. అలాగే ఉగ్రవాదం,

# వైకాపాకు మరో షాక్!

## వైకాపాకు వాసిరెడ్డి పద్మ రాజీనామా..జగన్‌పై తీవ్ర విమర్శలు

- గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా వాసిరెడ్డి పద్మ
- రాజీనామా లేఖను వైకాపా కార్యాలయానికి పంపిన వాసిరెడ్డి పద్మ
- వైకాపా పాలనలో మాజీ సీఎం జగన్ ప్రజలను అన్నివిధాలుగా మోసం చేశారు
- ప్రభుత్వ మద్యం పేరిట పేద ప్రజలను దోచుకున్నారు
- ఐదేళ్ల పాలనలో ఎప్పుడూ ప్రజా సమస్యలను పట్టించుకోలేదు
- వైకాపాలో మహిళలకు ఎలాంటి ప్రాధాన్యత లేదు
- ఎన్నో అవమానాలు ఎదురైనా క్రమశిక్షణ కలిగిన నేతగా పార్టీ కోసం పనిచేశా..
- మహిళలపై జరుగుతున్న దాడులను వైకాపా రాజకీయంగా వాడుకోవడం బాధాకరం
- మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, జగన్ దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదు
- పార్టీని నడిపించడంలో, పాలనలో జగన్‌కు బాధ్యత లేదు
- నియంతృత్వ ధోరణిని ప్రజలు మెచ్చుకోరని ఎన్నికల తీర్పు స్పష్టం చేసింది
- నాయకులు, కార్యకర్తల కోసం ఉండాల్సింది 'గుడ్ బుక్' కాదు 'గుండె బుక్

2లో



వైకాపాకు మరో షాక్ తగిలింది. ఆ పార్టీ మహిళా నేత, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ రాజీనామా చేశారు.

**గుంటూరు:** వైకాపాకు మరో షాక్ తగిలింది. ఆ పార్టీ మహిళా నేత, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ రాజీనామా చేశారు. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు ఆమె దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో వైకాపాను ఆమె వీడారు. రాజీనామా లేఖను వైకాపా కార్యాలయానికి వాసిరెడ్డి పద్మ పంపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా అధ్యక్షుడు జగన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. "వైకాపా పాలనలో మాజీ సీఎం జగన్ ప్రజలను అన్నివిధాలుగా మోసం చేశారు. ప్రభుత్వ మద్యం పేరిట పేద ప్రజలను దోచుకున్నారు. ఐదేళ్ల పాలనలో ఎప్పుడూ ప్రజా సమస్యలను పట్టించుకోలేదు. వైకాపాలో మహిళలకు ఎలాంటి ప్రాధాన్యత లేదు. ఎన్నో అవమానాలు ఎదురైనా క్రమశిక్షణ కలిగిన నేతగా పార్టీ కోసం పనిచేశాను. మహిళలపై జరుగుతున్న దాడులను వైకాపా రాజకీయంగా వాడుకోవడం బాధాకరం. గత ప్రభుత్వం హయాంలోనూ అనేక

# తుఫాన్ ఉగ్రరూపం..!!

- బాబోయ్... ఏపీలో ఈ ప్రాంతాలకు భారీ వర్షాలు
- బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం
- 'దానా' తుఫానుగా బలపడింది
- ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలను
- 24వ తేదీన తీవ్ర తుఫానుగా బలపడుతుంది..
- తీరాన్ని తాకుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది
- గాలి గంటకు 100-110 కిమీ వేగంతో,
- గరిష్టంగా 120 కిమీ వేగంతో తీరాన్ని దాటే అవకాశం

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం 'దానా' తుఫానుగా బలపడింది. ఇది వాయువ్య దిశగా కదులుతోంది. ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలను 24వ తేదీన తీవ్ర తుఫానుగా బలపడి.. తీరాన్ని తాకుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.



మంగళవారం తూర్పు మధ్య బంగాళా ఖాతం మీద ఉన్న తీవ్ర వాయుగుండం బలపడి, 'దానా' తుఫానుగా మారి, వాయువ్య దిశగా గత 6 గంటలలో గంటకు 15 కి.మీ వేగంతో కదిలి, బుధవారం అనగా అక్టోబర్ 23వ తేదీ ఉదయం 08.30 గంటలకు అదే ప్రాంతంలో 16.5లీ ఉత్తర అక్షాంశం, 89.6లీ తూర్పు రేఖాంశం వద్ద.. దాదాపు పారాదీప్(ఒడిశా)కు ఆగ్నేయంగా 520 కి.మీ.. సాగర్ ద్వీపం(పశ్చిమ బెంగాల్)కు ఆగ్నేయంగా 600 కి.మీ.. ఖేపుపరా (బంగ్లాదేశ్)కు దక్షిణ–ఆగ్నేయంగా 610 కి.మీ దూరంలోనూ కేంద్రీకృతమై ఉంది. ఇది వాయువ్య దిశగా పయనించి,

..2వ పేజీలో



## ఏపీపీఎస్సీ కొత్త ఛైర్‌పర్సన్‌గా రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్..!

రాష్ట్రంలో కూటమి సర్కార్ కొలువు దీరిన తర్వాత అనూహ్యంగా ఖాళీ అయిన ఏపీపీఎస్సీ చైర్మన్ పదవి ఎట్టకేలకు నియమాకం పూర్తైంది. బుధవారం మధ్యాహ్నం కొత్త ఛైర్మన్ నియామకానికి సంబంధించిన ఉత్తర్వులును ఏపీ సర్కార్ విడుదల చేసింది..

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ (ఏపీపీఎస్సీ)ను ఎట్టకేలకు నియమించారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి అనురాధ ఏపీపీఎస్సీ కొత్త ఛైర్‌పర్సన్‌గా నియామకమయ్యారు. ఈ మేరకు బుధవారం (అక్టోబర్ 23) మధ్యాహ్నం రాష్ట్రప్రభుత్వ చీఫ్ సెక్రటరీ నీరభ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇంటెలిజెన్స్ చీఫ్, హోంశాఖ కార్యదర్శిగా అనురాధ బాధ్యతలు నిర్వహించారు. తాజాగా ఏపీపీఎస్సీ బాధ్యతల్ని గాడిన పెట్టాలని భావిస్తున్న ఏపీ సర్కార్ ఆ బాధ్యతల్ని సమర్ధవంతంగా, నిష్పాక్షికంగా నిర్వహించే అధికారుల కోసం జల్లెడ పట్టి ఎట్టకేలకు ఏపీ క్యాడర్‌కు చెందిన అనురాధను నియమించింది. ఏఆర్ అనురాధ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ విభాగానికి చీఫ్‌గా పనిచేసిన మొదటి మహిళా ఐపీఎస్‌గా గుర్తింపు పొందారు. ఆమె సర్వీస్‌లో

..2వ పేజీలో

# ఏపీ కేబినెట్... కీలక నిర్ణయాలు..!!

## శారదాపీఠం భూ కేటాయింపులు రద్దు..

## దీపావళి నుంచి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం

నగదు చెల్లించి సిలిండర్ కొనుగోలు చేస్తే.. 48 గంటల్లో అకౌంట్‌లో నగదు జమయ్యేలా చూడాలి

- ఒకేసారి మూడు సిలిండర్లు తీసుకోకుండా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ ఇవ్వాలి
- ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఏడాదికి రూ.2700 కోట్ల భారం పడుతుంది
- ఉచిత ఇసుక విధానంలో సీనరేజ్, జీఎస్టీ ఛార్జీల రద్దుకు మంత్రివర్గం ఆమోదం
- సీనరేజ్ ఛార్జీల రద్దు వల్లే ప్రభుత్వంపై రూ.264 కోట్ల భారమని అంచనా
- ఉచిత ఇసుక లక్ష్యం నెరవేర్చేందుకు నష్టం భరిద్దామని సీఎం చెప్పినట్టు సమాచారం
- పట్టా భూముల్లో ఎవరి ఇసుక వారు తీసుకునేందుకు మంత్రివర్గం ఆమోదం
- ఉచిత ఇసుక సరిగా అమలయ్యేలా చూడాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులకు సీఎం ఆదేశాలు
- ఇసుక లేని జిల్లాల్లో మినరల్ డీలర్లను పెట్టి ధరల నియంత్రణ చేపట్టాలి
- ఆలయ కమిటీల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించేందుకు కేబినెట్ ఆమోదం

2లో



**అమరావతి:** సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ మంత్రి వర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దీపావళి నుంచి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నగదు చెల్లించి సిలిండర్ కొనుగోలు చేస్తే.. 48 గంటల్లో తిరిగి అకౌంట్‌లో నగదు జమయ్యేలా చూడాలని నిర్ణయించారు. ఒకేసారి మూడు సిలిండర్లు తీసుకోకుండా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఏడాదికి రూ.2700 కోట్ల భారం పడుతుందని మంత్రివర్గంలో చర్చ జరిగింది. ఉచిత ఇసుక విధానంలో సీనరేజ్, జీఎస్టీ ఛార్జీల రద్దుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీనరేజ్ ఛార్జీల రద్దు వల్లే ప్రభుత్వంపై రూ.264 కోట్ల భారమని అంచనా వేశారు. ఉచిత ఇసుక లక్ష్యం నెరవేర్చేందుకు నష్టం భరిద్దామని సీఎం చెప్పినట్టు సమాచారం. పట్టా భూముల్లో ఎవరి ఇసుక వారు తీసుకునేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉచిత ఇసుక సరిగా అమలయ్యేలా చూడాలని మంత్రులు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇసుక లేని జిల్లాల్లో మినరల్ డీలర్లను పెట్టి ధరల నియంత్రణ చేపట్టాలని నిర్ణయించారు. ఆలయ కమిటీల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించేందుకు, సభ్యుల సంఖ్య పెంచే చట్ట సవరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. విశాఖకు చెందిన వివాదాస్పద పీఠాధిపతి స్వరూపానందేంద్రకు చెందిన శారదాపీఠానికి జగన్ ప్రభుత్వం అప్పనంగా కట్టబెట్టిన 15 ఎకరాల అత్యంత విలువైన భూమిని వెనక్కి తీసుకోవాలనే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ తన గురువు, అత్యంత సన్నిహితుడైన స్వరూపానందేంద్ర కోరిందే తడవుగా..

సూర్య



# తుఫాన్ ఉగ్రరూపం..!!

**(మొదటిపేజి తరువాయి)** 24వ తేదీ తెల్లవారుజామున, వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫానుగా బలపడుతుంది. ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాల దగ్గర, పూరి, సాగర్ ద్వీపం మధ్య, భితార్కనికా, ధమరా(ఒడిశా)కు దగ్గర 24వ తేదీ రాత్రి నుంచి అక్టోబర్ 25వ తేదీ ఉదయానికి, తీవ్రమైన తుఫానుగా గాలి గంటకు 100-110 కిమీ వేగంతో, గరిష్టంగా 120 కిమీ వేగంతో తీరాన్ని దాటే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో వాయువ్య లేదా ఉత్తర దిశగా గాలులు వీస్తున్నాయి.



**రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు:**

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం:- ఈరోజు, రేపు:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**ఎల్లుండి:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

**దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ :- ఈరోజు, రేపు, ఎల్లుండి:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

**రాయలసీమ :- ఈరోజు:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**రేపు:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**ఎల్లుండి:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు..!!

**(మొదటిపేజి తరువాయి)** భీమిలి పట్టణాన్ని ఆనుకుని కొత్తవలస గ్రామ పరిధిలో, సముద్ర తీరానికి దగ్గర్లో రూ.కోట్ల విలువ చేసే భూమిని ఎకరం రూ.లక్ష చొప్పున అడ్డగోలుగా ఇచ్చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమ భూ కేటాయింపులపై సమీక్షలో భాగంగా ఎన్డీయే ప్రభుత్వం దీన్ని గుర్తించింది. శారదాపీఠానికి భూముల కేటాయింపును రద్దు చేయాలని నిర్ణయించింది.

## వైకాపాకు మరో షాక్!

**(మొదటిపేజి తరువాయి)** దాడులు జరిగాయి. సీఎం హోదాలో జగన్ ఎప్పుడూ బాధితులను పరామర్శించలేదు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, దాడులను ఆయన దృష్టికి తీసుకెళ్లినా కనీస చర్యలు తీసుకోలేదు. పార్టీని నడిపించడంలో, పాలనలో జగన్‌కు బాధ్యత లేదు. నియంతృత్వ ధోరణిని ప్రజలు మెచ్చుకోరని ఎన్నికల తీర్పు స్పష్టం చేసింది. జగన్ 'గుడ్ బుక్' పేరుతో మరోసారి మోసానికి సిద్ధమయ్యారు. నాయకులు, కార్యకర్తల కోసం ఉండాల్సింది 'గుడ్ బుక్' కాదు 'గుండె బుక్" అని వాసిరెడ్డి పద్మ పేర్కొన్నారు.

## ఏపీపీఎస్సీ కొత్త ఛైర్‌పర్సన్‌గా రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్..

**(మొదటిపేజి తరువాయి)** డీజీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో కూడా విధులు నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాలోఎస్పీగా, ఐజీగా పని చేశారు.

**ఎవరీ సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ అనురాధ?...** 1987 బ్యాచ్‌కు చెందిన ఏపీ క్యాండర్‌కు చెందిన ఏఆర్ అనురాధ భర్త కూడా ఐపీఎస్ ఆఫీసరే. ఆయన ఎవరో కాదు నిమ్మగడ్డ సురేంద్రబాబు. ఈయన కూడా ఐపీఎస్ అధికారిగా పలు బాధ్యతలు నిర్వహించారు. ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిర్ణయం మేరకు సీనియర్ ఐపీఎస్ అనురాధను ఏపీపీఎస్సీ ఛైర్‌పర్సన్‌గా నియమించినట్లు తెలుస్తుంది. ఇక రాష్ట్రంలో గత ఎన్నికల్లో భారీ మెజార్టీతో అధికారం దక్కించుకున్న కూటమి సర్కార్.. అధికారంలోకి రాగానే అప్పటి వరకూ ఏపీపీఎస్సీ చైర్మన్‌గా కొనసాగుతున్న గౌతమ్ సవాంగ్ తన పదవికి రాజీనామా చేశారు. ఇక గత ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీ గ్రూప్స్ పరీక్షల నిర్వహణలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని అప్పటి ప్రతిపక్ష నేతలు ఓ రేంజ్‌లో ఆరోపణలు చేశారు. ఇక గ్రూప్ 1 పరీక్షల మూల్యాంకనంలోనూ అక్రమాలకు పాల్పడ్డారని, తమకుకావాల్సిన వారికి మాత్రమే ఒకటికి మూడు సార్లు మూల్యాంకనం చేసి అనుకూలంగా వ్యవహరించారనే విమర్శలు వచ్చాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో మరో ఏడాది పాటు పదవీ కాలం ఉన్నప్పటికీ గౌతతమ్ సవాంగ్ ఏపీపీఎస్సీ ఛైర్మన్ బాధ్యతల నుంచి వైదొలగారు.



### మిస్టరీగా మారిన.. షేక్ హసీనా 'రాజీనామా లేఖ'

బంగ్లాదేశ్‌లో విద్యార్థుల ఆగ్రహానికి గురైన షేక్ హసీనా.. ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసి దేశం వీడాల్సి వచ్చింది. అక్కడ తాజాగా మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే, ఈసారి మాత్రం దేశాధ్యక్ష పదవి నుంచి మొహమ్మద్ షహాబుద్దీన్ వైదొలగాలని డిమాండు చేస్తూ అధ్యక్ష భవనం 'బంగాభబన్'ను ఆందోళనకారులు చుట్టుముట్టారు. ఇందుకు షేక్ హసీనా 'రాజీనామా లేఖ' కారణమయ్యింది. ఆ లేఖ గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు తాజా దుమారానికి తెరలేపాయి. ఇంతకీ ఏం జరిగిందంటే..! బంగ్లాదేశ్ అధ్యక్షుడు మొహమ్మద్ షహాబుద్దీన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "ఆ రోజు షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసినట్లు విన్నాను. అయినప్పటికీ దానిని ధ్రువీకరించేందుకు రాజీనామా లేఖ సహా నా దగ్గర ఎటువంటి ఆధారాలు లేవు. ఎంత ప్రయత్నించినా ఆ లేఖ లభ్యం కాలేదు. బహుశా లేఖ ఇచ్చేందుకు ఆమె (షేక్ హసీనా)కు సమయం ఉండకపోవచ్చు" అని పేర్కొన్నారు. ఇదే విషయంపై సైన్యాధిపతిని వాకబు చేయగా అక్కడ నుంచీ ఇదేవిధమైన సమాధానం వచ్చిందన్నారు.

## రైల్వేస్టేషన్‌లో పోలీసులు తనిఖీలు..

### ఒక్కసారిగా ఆగిన జాగిలం..

**విశాఖపట్నం రైల్వే స్టేషన్లో నార్కోటిక్ డాగ్ సహాయంతో పోలీసులు 10 కిలోలకు పైగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్నిఫర్ డాగ్ సీజర్ గుర్తించడంతో ఈ స్మగ్లింగ్ వెలుగులోకి వచ్చింది.**



అది విశాఖ రైల్వే స్టేషన్.. వచ్చే పోయే రైళ్లతో ట్రాక్ బిజీబిజీగా ఉంది. ప్రయాణికులతో సందడిగా మారింది. ఈ సమయంలో నార్కోటిక్ డాగ్‌తో తనిఖీలు చేస్తున్నారు పోలీసులు. ప్లాట్‌ఫార్మ్‌పైకి వెళుతూ.. వెళుతూ.. ఆ పోలీసు జాగిలం ఒక్కసారిగా ఆగింది. ఎందుకు ఆగిందని అనుమానం వచ్చింది పోలీసులకు.. ఎంతగా రమ్మన్నా ఆ జాగిలం అక్కడ నుంచి కదలడం లేదు. దీంతో పోలీసులు అక్కడ చెక్ చేశారు. ఇంకేముంది గుట్టుగా గంజాయి స్మగ్లింగ్ జరిగిపోతోంది. డాగ్ చాకచక్యంతో ఆ గుట్టు అంతా బయటపడింది. దాదాపుగా 10:30 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. తదుపరి చర్యల కోసం రైల్వే పోలీసులకు అప్పగించారు. తనిఖీలు చేపట్టి గంజాయి గుర్తించిన నార్కో టిక్ స్నిఫర్ డాగ్ సీజర్‌ను, డాగ్ హ్యాండ్లర్ రాంప్రసాద్‌ను అభినందించారు సీపీ బాగ్చి. విశాఖ సిటీలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను నిర్వీర్యం చేయడంలో భాగంగా సీపీ.. ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ సహకారంతో అదనంగా 8 స్నిఫర్ డాగ్స్ సిద్ధం చేశారు. వాటిని శిక్షణ నిమిత్తం కేనైన్ ట్రైనింగ్ సెంటర్‌కు పంపారు. ఇవి అతి త్వరలో అందుబాటులోకి వచ్చి నగరంలో గంజాయి ఇతర నార్కోటిక్ డ్రగ్స్ కట్టడిలో ముఖ్య పాత్ర పోషిస్తాయని సీపీ కార్యాలయం ప్రకటించింది.

## పగిలిన తుంగభద్ర పైప్‌లైన్..

### 50 ఎకరాల్లో నీట మునిగిన పంట!

కర్నూలు జిల్లాలో తుంగభద్ర పైప్‌లైన్ లీక్ కావడంతో రెండు రోజుల నుంచి నీరు వృధాగా పోతోంది. దీని కారణంగా దాదాపు 50 ఎకరాల వరకు పంట నీట మునిగింది. నీట్లో పత్తిపంట మునిగిపోయింది. దీంతో రైతులు ఆందోళన కర్నూలు జిల్లాలో తుంగభద్ర పైప్‌లైన్ లీక్ కావడంతో రెండు రోజుల నుంచి నీరు వృధాగా పోతోంది. దీని కారణంగా దాదాపు 50 ఎకరాల వరకు పంట నీట మునిగింది. నీట్లో పత్తిపంట మునిగిపోయింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కోస్గి మండలం సాతనూరు సమీపంలో ఈ ఘటన జరిగింది. పులికనుమ పంప్‌హౌస్ పైప్‌లైన్ పగిలి రెండు రోజులు అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ స్థానికులు, రైతులు మండిపడుతున్నారు. పగిలిపోయిన పైప్‌లైన్‌ను బాగు చేయించాలని కోరుతున్నారు. ఈ పైపులైన్ పగిలిపోవడంతో భారీ ఎత్తున నీరు పొలాల్లోకి ప్రవహిస్తోంది. దీంతో తీవ్ర పంట నష్టం జరుగుతుందని రైతులు వాపోతున్నారు.



## దానికి కోర్టు అనుమతి అవసరమా..

# నాకు తెలీదు

**: సుప్రీంకి ఢిల్లీ ఎల్జీ సమాధానం**

**చెట్ల నరికివేతకు న్యాయస్థానం అనుమతి తీసుకోవాలనే విషయం తనకు తెలియదని ఢిల్లీ ఎల్జీ వీకే సక్సేనా సుప్రీంకోర్టుకు సమర్పించిన ప్రమాణపత్రంలో పేర్కొన్నారు.**

**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో చెట్ల నరికివేతకు న్యాయస్థానం అనుమతి ఉండాలనే విషయంపై తనకు అవగాహన లేదంటూ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా సుప్రీంకోర్టుకు తెలిపారు. ఆయన సమర్పించిన ప్రమాణపత్రంలో ఈ విషయాన్ని పేర్కొన్నారు. ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్‌పర్సన్‌గా కూడా వీకే సక్సేనా బాధ్యత వహిస్తున్నారు. రిడ్జ్ ప్రాంతంలో దాదాపు 600 చెట్లను నరికేయడంపై ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిని పరిశీలించిన న్యాయస్థానం.. అక్రమంగా 600 చెట్లను నేల కూల్చడంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో అఫిడవిట్ ద్వారా తెలియజేయాలని ఎల్జీని ఆదేశించింది. దీనిపై తాజాగా ఆయన ప్రమాణపత్రం సమర్పించారు. తాను రిడ్జి ప్రాంతంలో మెడికల్ ఫెసిలిటీ నిర్మించాలనుకున్న ప్రదేశాన్ని ఫిబ్రవరి 3వ తేదీన సందర్శించినట్లు ఎల్జీ తన ప్రమాణప్రతంలో పేర్కొన్నారు. ఆ సమయంలో ఆ నిర్మాణ అవసరం, ప్రాధాన్యం, దానికి కేటాయించిన వనరుల అంశాలను మాత్రమే పరిగణనలోకి తీసుకొన్నట్లు తెలిపారు. తిరిగి వస్తున్న సమయంలో రోడ్డు విస్తరణ జరుగుతున్న స్థలంలో ఆగినట్లు తెలిపారు. నాడు కోర్టు అనుమతి లేకుండా చెట్లను నరికివేయకూడదనే అంశాన్ని ఎవరూ తన దృష్టికి తీసుకురాలేదని పేర్కొన్నారు. అయితే.. ప్రాజెక్టు కోసం చెట్ల నరికివేతకు అనుమతి కోరుతూ మార్చి 21న డీడీఏ ద్వారా దరఖాస్తు చేసుకున్న తర్వాత ఆ విషయం తనకు తెలిసినట్లు ఎల్జీ వివరించారు. చెట్లను నరికివేయడానికి కాంట్రాక్టర్‌లకు డీడీఏ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆ విభాగానికి చెందిన కొందరు అధికారులు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. తాజాగా దీనిపై సుప్రీం విచారణ చేపట్టింది.

## చిరుత గోళ్ళు, కొరలే కాదు చిరుతల కాళ్లు నరుకుతున్న

# మాయగాళ్లు..?

**చిరుతపులుల కళేబరాలను గుర్తించిన అటవీశాఖ హడలిపోతోంది. మృతి చెందిన చిరుతపులుల కాళ్లను నరికి, కోరలను మాయం చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది.**


చిత్తూరు జిల్లా అడవుల్లో చిరుత పులుల మరణ మృదంగం కొనసాగుతోంది. రెండు రోజుల క్రితం రెండు చోట్ల చిరుతలు మృతి కలకలం రేపుతోంది. యాదమరి, సోమల అటవీ ప్రాంతాల్లో చిరుతపులుల కళేబరాలను గుర్తించిన అటవీ శాఖ హడలిపోతోంది. మృతి చెందిన చిరుతపులుల కాళ్లను నరికి, కోరలను మాయం చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. వేటగాళ్ల ఉచ్చుకు చిరుతలు బలవుతున్నాయా? లేదంటే ప్రమాదాలకు గురై మరణిస్తున్నాయా..? అన్న దానిపై స్పష్టత లేకపోగా చిరుతల మరణాల వ్యవహారం మాత్రం సంచలనంగా మారింది.. ! ఉమ్మడి చిత్తూరు జిల్లా అటవీ ప్రాంతంలో పోచింగ్ ప్రాబ్లం చిరుతపులుల మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. శేషాచలం, కౌండిన్య అభయారణ్యంలో మృత్యువాత పడుతున్న చిరుతలు ఉనికిని కోల్పోతున్నాయి. వరుసగా బయటపడుతున్న చిరుతల మరణాల వ్యవహారం అటవీ శాఖను షాక్‌కు గురి చేసింది. రెండు రోజుల క్రితం కౌదన్య అభయారణ్యం పరిసరాల్లోని యాదమరి మండలం తాళ్లమడుగు అటవీ ప్రాంతంలో చిరుత మృతి చెందినట్లు గుర్తించింది అటవీశాఖ సిబ్బంది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకే చిరుత పులి మృతి చెందినట్లు గుర్తించిన అటవీ శాఖ సిబ్బంది చిరుత నోటిలోని కోరలు, కాళ్లు నరికి పంజాలోని గోర్లు పీకేసినట్లు గుర్తించారు. పక్కాగా వేటగాళ్ళ ఉచ్చుకు బలైనట్లు అనుమానించారు. ఘటన స్థలాలికి చేరుకున్న అటవీశాఖ ఉన్నతాధికారులు, పోలీసులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. డీ కంపోజైన చిరుత కళేబరానికి పోస్టుమార్టం నిర్వహించిన తిరుపతి జూ వైద్యులు స్థానిక వెటర్నరీ డాక్టర్లు వేటగాళ్ల పనేనన్న నిర్ధారణకు వచ్చారు. చిరుత మృతికి గల కారణాలను అన్ని కోణాల్లో పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు చిరుత మృతికి వేటగాళ్ల ఉచ్చు కారణమా లేక రైతులు పంటపొలాలకు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు కారణమా అన్న కోణంలోనూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అనారోగ్యంతోనేమైనా మృతి చెందిందా అన్న కోణం లోనూ విచారణ చేస్తున్నా వేటగాళ్ల చేతిలోనే చిరుత మృతి చెంది ఉంటుందని ప్రాథమిక నిర్ధారణకు వస్తున్నారు. మరోవైపు సోమల మండలం గట్టువారిపల్లి అటవీ ప్రాంతంలో చిరుత మృతి గుర్తించిన అటవీశాఖ అక్కడ సేమ్ సీన్ రిపీట్ అయినట్లు భావిస్తున్నారు. మృతి చెందిన చిరుత కళేబరం కాళ్లు, నోట్లోని పళ్ళు మాయం అయినట్లు గుర్తించిన అటవీశాఖ అధికారులు అక్కడ కూడా వేటగాళ్ల పనేనన్న అనుమానిస్తున్నారు. ఇలా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చిరుతలు వేటగాళ్లకు బలవుతున్నట్లు గుర్తించారు. విద్యుత్ తీగలు, ఉచ్చులు, నాటు తుపాకులతో వన్యప్రాణులను స్మగ్లర్లు వేటాడుతున్నట్లు అనుమానిస్తున్నారు చిత్తూరు జిల్లా ఫారెస్ట్ అధికారి భరణి. ఇలా చిరుతలను చంపుతున్న వేటగాళ్ల ను పట్టుకునే పనిలో ఉన్న అటవీశాఖ సిబ్బంది చిరుత మరణాలపై కీలక విషయాలు సేకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. కౌడిన్య అభయారణ్యం ప్రాంతంలో వన్యప్రాణుల ఎక్కువగా వేటాడుతున్నట్లు గుర్తించింది. బంగారుపాలెం, యాదమరి, తమిళనాడు సరిహద్దు అటవీ ప్రాంతాల్లో వన్య ప్రాణుల వేట పై ఫారెస్ట్ అధికారులు నిఘా పెట్టింది.



## గుంటూరు జీజీహెచ్‌లో వైకాపా కార్యకర్తల హల్‌చల్..

### పోలీసుల తీరుపై విమర్శలు

**అమరావతి:** వైకాపా అధ్యక్షుడు జగన్ గుంటూరు జిల్లా పర్యటనలో పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపించింది. రౌడీషీటర్ దాడిలో మృతిచెందిన తెనాలి యువతి కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ జీజీహెచ్‌కు వచ్చారు. వేలాది మంది రోగులు వచ్చే ఈ ఆస్పత్రి ప్రాంగణంలోకి ఆయన వెంట వందలాది మంది వైకాపా కార్యకర్తల్ని అనుమతించారు. జీజీహెచ్‌లో జగన్ ఉన్న గంటన్నర సేపు వారు ఆసుపత్రి పరిసరాల్లో గందరగోళం సృష్టించారు. జగన్ అనుకూల నినాదాలతో పాటు సీఎం చంద్రబాబును దూషిస్తూ అలజడి సృష్టించారు. వైకాపా మూకల అరాచకంతో ఆస్పత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు ఇబ్బందులు పడ్డారు. జగన్ వచ్చి వెళ్లే వరకూ ఆసుపత్రి ప్రధాన గేటును మూసివేశారు. దీంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. వైకాపా కార్యకర్తలు ఆస్పత్రిలో అత్యవసర విభాగానికి వెళ్లే మార్గం వద్ద అడ్డుగా నిలుచున్నారు. అంబులెన్సులు కూడా రాలేని పరిస్థితి కల్పించారు. ఆస్పత్రి ప్రాంగణంలో గేట్లు దూకటంతో పాటు.. అక్కడి చెట్లు ఎక్కి నానా బీభత్సం సృష్టించారు. పరామర్శకు వచ్చే సమయంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో జగన్ రావడంపై విమర్శలు వెల్లువెత్తాయి. కార్యకర్తలందరినీ పోలీసులు లోపలకు అనుమతించటంపైనా విమర్శలు వస్తున్నాయి. ముగ్గురు డీఎస్పీలు విధుల్లో ఉన్నా పరిస్థితిని అదుపు చేయలేకపోయారు. గతంలో బీటెక్ విద్యార్థి రమ్య హత్యకు గురైనప్పుడు నారా లోకేశ్ ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించకుండా పోలీసులు అడ్డుకున్నారు. అరెస్టు చేసి పెదనందిపాడు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇప్పుడు మాత్రం జగన్‌కు రాచబాట పరిచారు. మాజీ ముఖ్యమంత్రి హోదాలో జగన్ పర్యటనకు ఇబ్బందులు లేకుండా చూడటం వరకూ ఫర్వాలేదు. కానీ.. ఆస్పత్రిలో రోగులను ఇబ్బంది పెట్టేలా వైకాపా శ్రేణులు వ్యవహరిస్తున్నా వారిని కట్టడి చేయలేకపోవడంపై విమర్శలు వస్తున్నాయి.



# మా మద్దతు ఎప్పుడూ దౌత్యానికే...

**(మొదటిపేజి తరువాయి)** ఉగ్ర సంస్థలకు వనరులను సమకూర్చడాన్ని కట్టడి చేసే విషయంలో ద్వంద్వ ప్రమాణాలు పాటించొద్దు. ఉగ్రవాదాన్ని ఉగ్రవాదంగానే చూడాలి. మన దేశాల్లో యువతను అతివాదభావజాలం వైపు మరల్చే చర్యలను అడ్డుకునే విషయంలో చురుగ్గా వ్యవహరించాలి. సైబర్ సెక్యూరిటీ, సురక్షిత కృత్రిమ మేధకోసం అంతర్జాతీయ నియంత్రణలను తీసుకువచ్చేందుకు మనమంతా కృషి చేయాలి" అని సూచించారు. అలాగే బ్రిక్స్ భాగస్వాములుగా ఇతర దేశాలను ఆహ్వానించేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ఈ విషయంలో వ్యవస్థాపక సభ్య దేశాల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలన్నారు. ఐరాస భద్రతా మండలి, ఇతర అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు రావాల్సిన ఆవశ్యకతను మరోసారి గుర్తుచేశారు. గ్లోబల్ సౌత్(వర్ధమాన దేశాలు) దేశాల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. భిన్నమైన ఆలోచనాధోరణులు, భావజాల సమ్మేళనంగా ఏర్పడిన బ్రిక్స్.. ప్రపంచానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఇది 'బ్రిక్స్' కూటమి 16వ శిఖరాగ్ర సదస్సు. ఈ సందర్భంగా సభ్య దేశాల నాయకులు దిగిన గ్రూప్ ఫొటోను భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాతో బ్రిక్స్ కూటమి ఏర్పాటైంది. ఇప్పుడు దాన్ని విస్తరించి ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలకూ సభ్యత్వం ఇచ్చారు. కూటమి విస్తరణ తర్వాత ఇదే తొలి శిఖరాగ్ర సదస్సు.



# భావి వైద్యులుగా లాభాపేక్ష లేకుండా పేదలకు సేవ చేయండి

**వైద్య రంగంలో పరిశోధనలతో సరికొత్త వైద్య పద్ధతులను కనిపెట్టాలి**

**నీట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన గురుకుల విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు అక్టోబరు 23 సూర్య న్యూస్** భావి వైద్యులుగా లాభాపేక్ష లేకుండా పేదలకు సేవ చేయాలని, వైద్య రంగంలో పరిశోధనలతో సరికొత్త వైద్య పద్ధతులను కనిపెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నీట్ పరీక్షలో మెడిసిన్ సీటును సాధిం చిన విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో చిన్నటే కూరులోని డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల కళాశాల ఐఐటీ మెడికల్ అకాడమీ ద్వారా శిక్షణ పొంది నీట్ లో ప్రతిభ కనబరిచి మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.ఈ విద్యార్థులందర్నీ కలెక్టర్ శాలువాతో సత్కరించి, పెన్ను ను బహుమతిగా అందచేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులు, అధ్యాపకులతో సమావేశం అయ్యారు.వారితో మాట్లాడుతూ భవిష్యత్తులో వైద్యులుగా సమాజానికి సేవ చేయాలని సూచించారు..








లాభాపేక్ష లేకుండా పేదలకు సేవలందించాలని సూచించారు. వైద్య రంగంలో పరిశోధనల వైపు దృష్టి సారించి, మరెన్నో వైద్య పద్ధతులను కనిపెట్టాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో పాటు అధ్యాపకులను అభినందించారు.కల్లూరు మండలం చిన్నటేకూరులోని డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల కళాశాల ఐఐటీ మెడికల్ అకాడమీ లో అడ్మిషన్స్,సౌకర్యాల గురించి డిసివో, అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు.ఈ ఏడాది అకాడమీ నుండి 20 మంది విద్యార్థులు ఎంబిబిఎస్ కు, 8 మంది విద్యార్థులు ఐఐటీకి, 25 మంది విద్యార్థులు నిట్ కు,7మంది విద్యార్థులు సియూసెట్, ఒకరు ఐఐఐటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారని డిసిఓ కలెక్టర్ కు వివరించారు.కార్యక్రమంలో డిసిఓ శ్రీదేవి, ఐఐటీ మెడికల్ అకాడమీ డైరెక్టర్ ప్రత్యూష, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

---

## అనంత ఎంపీ అంబికాపై

# తప్పుడు ఆరోపణలు చేస్తే తాటతీస్తా

**వైసిపి పై సవాల్ విసిరిన టిడిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మండ్లరాజు**

**పామిడి అక్టోబర్ 23 సూర్య న్యూస్** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పై వైసిపి తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదంటూ టిడిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మండ్ల రాజు ఆధ్వర్యంలో బుధవారం పామిడి పట్టణంలో ఉన్న అంబేద్కర్ భవనంలో మండ్ల రాజు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల ఒక న్యూస్ ఛానల్లో అనంతపురం జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అంబికా లక్ష్మీనారాయణపై వైసిపి తప్పుడు ఆరోపణలు చేయడం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఖబర్దార్ వైసిపి నాయకుల్లారా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఐదేళ్ల పాలనలో మీరు చేసిన పాలనను చూసి ప్రజలు విసిగిపోయి మీకు 11 సీట్లు మాత్రమే మిగిల్చారని పేర్కొన్నారు. నేడు అనంతపురం ఎంపీగా ఎన్నికైన అంబికా లక్ష్మీనారాయణ ప్రజలతో మరింత మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు.అది చూసి వైసిపి నాయకులు ఓర్వలేక ఆయనపై తప్పుడు ప్రచారాలు చేయడం సమంజసం కాదన్నారు. ఇలాంటి ఎంపీ అనంతపురం జిల్లాలో ప్రజలకు అందుబాటులో ఉండడం ఎంతో సంతోషకరమని తెలిపారు. మా అనంతపురం ఎంపీ అంబికా పై తప్పుడు ఆరోపణలు చేస్తే తాట తీస్తామని టిడిపి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు బీసీ సెల్ అధ్యక్షుడు టి ఓబులేసు సుధీర్ టీడీపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దాతృత్వం చాటుకున్న వరికుంటపాడు

# మండల నాయకులు

**వరద బాధితులకు 6.5 లక్ష రూపాయల విరాళం**

**ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ గారికి చెక్కు అందజేత**

**వింజమూరు అక్టోబర్ 23 సూర్య న్యూస్** వరికుంటపాడు మండల నాయకులు అందరూ కలిసి వరద బాధితుల సహాయార్థం 6 లక్షల 50 వేల రూపాయలను వింజమూరు మండలం బొమ్మ రాజుచెరువు గ్రామంలో గల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం నందు వరికుంటపాడు మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు గారి చేతుల మీదుగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ గారికి అందజేసి, ఈ విరాళమును వరద బాధితులకు అందజేయాలని కోరారు.



# కోలాహలంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు శిక్షణ తరగతులు

**పార్టీ బలోపేతానికై సభ్యత్వ నమోదు కార్యక్రమం**

**సభ్యత్వ శిక్షణ తరగతులను ప్రారంభించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

**వింజమూరు అక్టోబర్ 23 సూర్య న్యూస్** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఈరోజు వింజమూరు మండలం బొమ్మ రాజు చెరువు గ్రామం లోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయము నందు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు శిక్షణా తరగతులను ప్రారంభించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు గారి ప్రతిమకు పూలమాలను వేశారు. అనంతరం కార్యక్రమమును ఉద్దేశించి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ఈనెల 26వ తేదీ నుంచి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందని, పార్టీ బలోపేతానికై ఈ సభ్యత్వ కార్యక్రమం తోడ్పడుతుందని అన్నారు. టిడిపి పార్టీ సభ్యత్వము తీసుకొనుటకు రుసుము 100 రూపాయలని, సభ్యత్వం తీసుకున్న కార్యకర్తకు ఏదైనా ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఇన్సూరెన్స్ రూపంలో 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచడం జరిగినదని,సహజంగా మరణించినచో మట్టి ఖర్చులకు 10వేల రూపాయలను అందించడం జరుగుతుందని తెలిపారు. విరివిగా గ్రామాలలోని ప్రజల దృష్టికి టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను తీసుకుని వెళ్లి అత్యధికంగా సభ్యత్వాలు నమోదు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టిడిపి సభ్యత్వం తీసుకుని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగమవుదామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయంలో

# హుండీల లెక్కింపు

**లెక్కింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఈఓ నటరాజ్ షణ్ముగం**

**విజయవాడ అక్టోబర్ 23 సూర్య న్యూస్** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం. వన్ టౌన్, రథం సెంటర్లో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, పాత శివాలయంలో హుండీలను దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు బుధవారం హుండీలు పర్యవేక్షణాధికారిగా ఏసీ కార్యాలయం నుండి వచ్చిన ఇన్స్పెక్టర్..సృజన్ పర్యవేక్షణలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ బొమ్ము మధు ఆలయ కార్యనిర్వహణాధికారి నటరాజ్ షణ్ముగం..సమక్షంలో హుండీలు లెక్కింపు నిర్వహించడం జరిగింది 27 హుండీలను దేవాలయ ప్రాంగణంలో లెక్కించగా 209 రోజులకు వచ్చిన ఆదాయం.వచ్చిన ఆదాయం. 4,40,851/- లు వచ్చినది ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు. రామ్ పిల్ల వాసు.నాగోతి విజయ నిర్మల.కామినేని కోమల, వేలాడి శాంతి, జూలూరు సౌజన్య శ్రీ లక్ష్మి.. కుమారి ఏనుగుల దుర్గ భవాని.. సమక్షంలో లెక్కింపు జరగనివి..మరియు భక్తులు, శ్రీ దుర్గ శివ సాయి సేవ సంఘం, కెనర బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి అక్టోబర్ 23 సూర్య న్యూస్** మండలం లోని కమలపాడు రోడ్డు గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో కోన ఉప్పలపాడు గ్రామంలో నివాసముంటున్న వద్ది రెడ్డి రవి కుమార్ రెడ్డి 26వ పుట్టినరోజు శుభ సందర్భముగా తన స్నేహితులతో కలిసి అగాపే ఆశ్రమంలోని వారికి స్వీట్స్, పండ్లు, జ్యూస్ లు, బ్రెడ్ ప్యాకెట్స్ పంచిపెట్టాడు.ఆ తర్వాత ఆశ్రమంలోని వారికి అందరికీ మంచి విందు ఏర్పాటు చేయించాడు. ఈ కార్యక్రమంలో తన స్నేహితులు సుభాన్, శ్రీకాంత్, సుభాన్ భాష పాల్గొన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్ర మంలోని వారంతా రవికుమార్ కు ,తన స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు.





# చర్ల మండలం లో బిజెపి సభ్యత్వాలు

**చర్ల అక్టోబర్ 23 సూర్య న్యూస్:** మండల పరిధిలోని చింతకుంట, మొగళ్లపల్లి, గొంపల్లి గ్రామాలలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొండేటి చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఓబీసీ మోర్చా జిల్లా ఇంచార్జ్ జన్ను వెంకట్ ,జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం లోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ అని, బూతు స్థాయిలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసి మరోసారి మా రికార్డ్ మేమే అధిగమిస్తామని అన్నారు. ప్రజలు బిజెపి వైపు ఉన్నారని, సభ్యత్వాలు తీసుకోడానికి స్వచంధంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మండల అధ్యక్షులు కొండేటి చంద్ర శేఖర్,ముత్యాల తాతజీ,అలెం సమ్మయ్య, సీనియర్ నాయకులు సాధం లోకనాధం, యడవల్లి శేషగిరి రావు, మాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సభల్లో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**పెద్దవడుగూరు అక్టోబర్ 23 సూర్య న్యూస్** మండల పరిధిలోని కొండూరు, వీరన్న పల్లి, కొట్టాలపల్లి గ్రామాలలో జెసి అస్మిత్ రెడ్డి పల్లె పండుగ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన ప్రజలను నేరుగా కలుసుకుంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రజా సమస్యలపై ప్రభుత్వ యంత్రాంగానికి పలు ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ప్రజలకు డ్రైనేజీ సమస్యలపై పలు సూచనలు సలహాలు చేశారు ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## అన్నదమ్ముల మధ్య భూమి తగాదాలతో

# అన్న దారుణ హత్య

**హత్య చేసిన సుఫారీ గ్యాంగ్ అరెస్ట్...నిందితులు పదిలక్షల రూపాయల సుపారీకి ఒప్పందం**

**ఒక ఆటో,ఐదు సెల్ ఫోన్స్,15 వేల నగదు,మారుణయుధాలుస్వాధీనం :డి.ఎస్.పి రాజశేఖర్ రాజు**

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 23 సూర్య న్యూస్:** మిర్యాలగూడ నియోజకవర్గ మాడుగులపల్లి మండలం నారాయణపురంలో ఈనెల 16న జరిగిన కాకునూరి కొండయ్య అనే వ్యక్తి దారుణ హత్య కేసును పోలీసులు చేదించారు.డి.ఎస్.పి రాజశేఖర్ రాజు కేసు వివరాలను వెల్లడించారు. ఆటోలో వచ్చిన నలుగురు వ్యక్తులు ఇంట్లో ఒంటరిగా ఉన్న కొండయ్య పై కత్తులు గొడ్డలితో దాడి చేసి హత మార్చారు.ఆపై ఆటోలో పారిపోవడానికి ప్రయత్నించారు.ఇది గమనించిన గ్రామస్తులు ఆటోను వెంబడించి ఇద్దరు దుండగులను పట్టుకొని దేహశుద్ధి చేశారు.మరో ఇద్దరు దుండగులు పరారయ్యారు. వారిని కూడా పోలీసులు అరెస్టు చేశారు.పట్టుబడ్డ నిందితులు పదిలక్షల రూపాయల సుపారీకి హత్యకు ఒప్పుకున్నట్లు చెప్పారు.కాగా భూతగాదాల నేపథ్యంలోనే హత్య జరిగినట్లుగా భావించిన పోలీసులు ఆ దిశగా విచారణ జరిపారు.భూ తగదాల నేపథ్యంలో సొంత అన్ననే హత్య చేయించినట్లు తమ్ముడు నేరం ఒప్పుకున్నాడు.ఈహత్య కేసులో పాల్గొన్న ఐదుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. వారి వద్ద నుండి ఒక ఆటో ఐదు సెల్ ఫోన్స్ 15వేల నగదు మారుణయుధాలు స్వాధీనం చేసుకున్నారు.స్థానిక సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో డి.ఎస్.పి రాజశేఖర్ రాజు కేసు వివరాలు మీడియాకు తెలిపారు.ఈ కేసును డి.ఎస్.పి రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో మిర్యాలగూడ సిఐ వీరబాబు,మాడుగుల పల్లి ఎస్సై క్రిష్ణయ్య,వారి సిబ్బంది చేదించడం జరిగింది.



# ఘనంగా ప్రభాస్ జన్మదిన వేడుకలు





**హిందూపురం అక్టోబర్ 23సూర్య న్యూస్** పాన్ ఇండియా స్టార్ రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. సందర్భం గా పురంలోని ఎస్వి థియేటర్లో ప్రత్యేకమైన షో ప్రదర్శించి కేక్ కటింగ్ చేసి అభిమానులందరూ ఆనందాన్ని పంచుకున్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేసి తమ సేవా భావాన్ని చాటుకున్నారు .ఈ కార్యక్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ టౌన్ వైడ్ ప్రెసిడెంట్ సడ్లపల్లి వెంకటేష్ రెడ్డి మరియు నవీన్, లక్ష్మణ్,సాయి,మంజునాథ్, రాకేష్‌రెడ్డి ,తేజ, లేపాక్షి నవీన్,తదితర అభిమానులు పాల్గొన్నారు.

# పోలీస్ విధుల పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 23 సూర్య న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ విధుల పై పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన రికార్డుల వివరములు పోలీసులు యొక్క బాధ్యతలు పోలీస్ స్టేషన్ లాకప్ పోలీస్ స్టేషన్ నందు ఉన్న ఆయుధముల గురించి పోలీస్ స్టేషన్ నందు అన్ని గదులలో అమర్చబడి ఉన్న %జజ% కెమెరాల గురుంచి అత్యవసర సమయములలో సత్వర న్యాయం కోసం బాధితులు చేయవలసిన నెంబర్ 100/112 ల పై అవగాహన కల్పించినట్లు తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే గిరిబాబు మరియు ఎస్సై వి వెంకట్రావు స్థానిక గీతమ్స్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులను ఆహ్వానించి పలు రకాల అంశాల పై వివరించి అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ రామచంద్ర రావు పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఈవో ఆదేశాల మేరకు పేరుకుపోయిన మట్టి తరలింపు

**పామిడి అక్టోబర్ 23 సూర్య న్యూస్** పట్టణంలో నాలుగో వార్డులను గత కొన్ని సంవత్సరాల నుండి మురికి నీరు పేరుకుపోయి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుంటే ఆ కాలనీ వాసులు జనసేన పార్టీ నాయకులు ఈవో గోపాల్ మరియు ఈ ఓ ఆర్ డి జోష్నా గత రెండు రోజుల క్రితం తెలియజేశారు వెంటనే స్పందించిన అధికారులు ఈవో గోపాల్ సుడిగాల పర్యటన చేసి చెత్తాచెదారం తీసి ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలిగించకుండా ఏకంగా మట్టిని ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలిగించకుండా తొలగించారు అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి పామిడి పట్టణంలో మా వార్డులో సమస్యలు పట్టించుకోని నార్డులే లేదు వెంటనే స్పందించినందుకు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కుమార్ స్వామి, రామాంజనేయులు,వీర ప్రతాప్, మురళి, నాగరాజు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### సర్వసభ్య సమావేశానికి...
# అధికారులు & ప్రజాప్రతినిధులు డుమ్మా..!

**అసహనంలో గ్రామ సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు**

**సోమందేపల్లి అక్టోబర్ 23 సూర్య న్యూస్** మండల సర్వసభ్య సమావేశం ప్రతి మూడు నెలలకు ఒకసారి విధిగా నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలు



మొక్కుబడిగా మారుతున్నాయి,అదే క్రమంలో మండల సర్వసభ్య సమావేశం తుతూ మంత్రంగా సాగింది, ఇన్చార్జ్ ఎంపీడీవో అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశాల్లో పలు సమస్యలు ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమానికి సోమందేపల్లి ఎంపీపీ గంగమ్మ, వైస్ ఎంపీపీ రత్నమ్మ, ఎంఈఓ ఆంజనేయులు నాయక్,హాజరై సమావేశాన్ని ప్రారంభించారు. అదే క్రమంలో గ్రామాలా భివృద్ధిపనులు కుంటు బడ్డయని గ్రామ సర్పంచులు అధికారులను నిలదీశారు. గ్రామాల్లో చేయాల్సిన పనులు, చేసిన పనుల నివేదికను అధికారులు చదువుతుండగానే సర్పంచులు కొంతమంది ధ్వజమెత్తారు.సమస్యలు పరిష్కరించాలని, అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం తగదని మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులకు సర్పంచులు ధ్వజమెత్తారు. ఈ సర్వసభ్య సమావేశంలో కొంతమంది అధికారులు,ప్రజా ప్రతినిధులు,సమావేశానికి డుమ్మా కొట్టారు. సర్వసభ్య సమావేశంలో సంబంధిత కొంతమంది అధికారులు, కొంతమంది ప్రజాప్రతినిధులు,కొంతమంది సర్పంచులు,కార్యక్రమంలో హాజరయ్యారు.

### పాణ్యం డిప్యూటీ తహసీల్దారుగా పనిచేసిన మల్లికార్జున రెడ్డి పై
# సిబిసిఐడి విచారణ జరిపించాలి

**రైతు పొలాలను తప్పుడు రికార్డులను సృష్టించి కోట్లు గడించిన డిప్యూటీ తాసిల్దార్**

**డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున రెడ్డి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి: సిపిఐ**

**నంద్యాల/ పాణ్యం అక్టోబర్ 23 సూర్య న్యూస్** పాణ్యం డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేసిన మల్లికార్జున్ రెడ్డి పిన్నాపురం భూములలో వేల కోట్ల రూపాయలు మధ్యవర్తి గా




వ్యవహరించి భూమి రికార్డు లేని వారికి భూమి రికార్డులు సృష్టించి బినామీ పేర్ల మీద అవినీతి సంపాదన పై సిబిసిఐడి విచారణ జరిపించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.నంద్యాల జిల్లాలో కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఏవో. డక్కా రవికుమార్ అవినీతిపై కోర్టు ఆదేశాల మేరకు సస్పెండ్ చేసి సిబిసిఐ డితో విచారణ జరిపించాలని వచ్చిన తీర్పును స్వాగతిస్తూ పాణ్యం మండలంలో పిన్నాపురం తదితర గ్రామాలలో గ్రీన్ కో సంస్థకు బ్రోకర్ల గా పనిచేసి మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తొత్తుగా వుంటూ భూమి రికార్డులు లేని వారికి భూమి రికార్డులు సృష్టించి బినామీ పేర్లతో అవినీతికి పాల్పడుతూ రైతు ల దగ్గర నుండి అతి తక్కువ రేటుకు భూములు కొనుగోలు చేయడంలో ప్రధాన పాత్ర వహించి వేల కోట్ల రూపాయలు సంపాదించిన అప్పటి పాణ్యం డిప్యూటీ ఎమ్మార్వో మల్లికార్జున్ రెడ్డి పై కూడా సిబి సిఐడి విచారణ జరిపించి కొల్లగొట్టిన ప్రజాదనాన్ని ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ద్వారా స్వాధీనం చేసుకోవాలని తెలిపారు.జిల్లా లో ఇలాంటి అవినీతి అధికారులు పదుల సంఖ్యలో వున్నారని జిల్లా కలెక్టర్ అటువంటి వారిని గుర్తించి వారిపై శాఖపరమైన. చట్టపరమైన చర్యలు చేపట్టి భవిష్యత్తులో ఇలాంటి అవినీతి తిమింగాలలను అదుపు పెట్టకపోతే ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని వారికి అండగా సిపిఐ పార్టీ ముందుండి అవినీతి అధికారులకు భరతం పడతామని పై నాయకులు హెచ్చరించారు.


# దుప్పట్లు, భోజన పొట్లాలుపంపిణీ



**ఆత్రేయపురం అక్టోబర్23 సూర్య న్యూస్:** పేదలకు దుప్పట్లు పంపించేశారు. మండలం ర్యాలి కి చెందిన అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన, ప్రముఖ పారిశ్రామి కవేత్త, శ్రీ శక్తి గ్రూప్ అధినేత డి వి మనోహర్ జన్మదినో త్సవాన్ని పురస్కరించుకుని ,ఆయన సమకూర్చిన దుప్పట్లు, భోజన పొట్లాలు ఎనర్జీ డ్రింక్స్ వంద మంది పేదలకు ప్రముఖ ఇంద్రజాలికుడు చింతా శ్యామ్ కుమార్ అనూస్ అధ్యక్షురాలు అన్నపూర్ణ చేతులమీదుగా పంపిణీ చేశారు.

### టిడ్కో ఛైర్మన్ ని సన్మానించిన కావలి నియోజకవర్గ
# ఇంచార్జ్ అళహరి సుధాకర్

**కావలి అక్టోబర్ 23 సూర్య న్యూస్** జనసేన పార్టీ కాంఫ్లిక్ మానేజ్మెంట్ ,ఆల్ ఇండియా మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ టిడ్కో ఛైర్మన్



గా విజయవాడఆఫీసు లో నేటి ఉదయం బాధ్యతలు తీసుకున్న సందర్భముగా కావలి నియోజకవర్గం ఇంచార్జి అళహరి సుధాకర్ జనసేన నాయకులు, వీరమహిళల తో కలిసి వారిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛము, మెమొంటో ఇచ్చి వారికి శుభాకాంక్షలు తెలుపారు.ఈ కార్యక్రములో వీర మహిళలు కొప్పుల లక్ష్మి, లక్ష్మి, నాయకులు కో-ఆర్డినేటర్ సుదీర్, కావలి టౌన్ అధ్యక్షుడు పొబ్బా సాయి, ఐ టీ కో-ఆర్డినేటర్ , అల్లూరు మండల అధ్యక్షుడు కార్తీక్ శర్మ, మస్తాన్, సాదు శ్రీధర్, అగస్టిన్ విజయ్, చందు, మండా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదంలో గాయపడ్డ టిడిపి కార్యకర్తను పరామర్శించిన...
# టిడిపి నాయకులు సిసి హరి

**సోమందేపల్లి అక్టోబర్ 23 సూర్య న్యూస్** మండల కేంద్రానికి చెందిన తెలుగు యువత అధ్యక్షుడు కోతుల బోయ ప్రసాద్ ను తేదేపా నాయకులు,తొగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షులు సిసి హరి, పరామర్శించారు.గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స చేయించుకుని,ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న ప్రసాద్ ను బుధవారం సిసి హరి, పరామర్శించారు. ఈ సందర్భంగ ప్రమాదం జరిగిన తీరు పై ఆరా తీసి,వైద్యులు చెప్పిన సూచనలు,సలహాలు పాటించాలని,పూర్తి ఆరోగ్యవంతుడై మళ్ళీ మామూలు స్థితికీ రావాలని,ఎళ్ళవేళ నీకు అండగ ఉంటాం,ఎ అవసరమైన సరే తనకి తెలపమన్నారు సిసి హరి,ఈ కార్యక్రమంలో రంగన గోపాల్, గట్టు మహేంద్ర, మజీద్, పోలా శ్రీనివాసులూ, జయరామ తదితరులు పాల్గొన్నారు.





### బుడమేరు వరద బాధితులకు కె.వి.ఐ.ఎస్.ఎస్.
# ఏ.పీ ఆర్థిక చేయూత

**విజయవాడ అక్టోబర్ 23 సూర్య న్యూస్** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక లో బుడమేరు వరదలలో సర్వస్వం కోల్పోయిన 8 కుటుంబాలకు కమ్మ వారి ఐక్య సేవా



సమితి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో 1,10,668 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ బుడమేరు వరద బాధితులకు గత నెలలో 200 కుటుంబాలకు వంట సామాగ్రి, మూడు రోజులు శిబిరాలలో భోజనం ఏర్పాటు, నిత్యవసర వస్తువులు కూరగాయలు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. సమితి కార్యవర్గ సభ్యులు పరుచూరి ప్రసాద్ మాట్లాడుతూ సమితి ద్వారా గత ఐదు సంవత్సరాలుగా ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం, నిరుపేదలకు వైద్య సహాయం అందజేస్తున్నట్లు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సూర్యదేవర మురళి, కొడాలి స్వాతి, పెమ్మసాని నాగలక్ష్మి, నెల్లూరి వీరయ్య, గోల్డ్ షాప్ రాజేష్, పరుచూరి వనజ, తదితరులు పాల్గొన్నారు.

### సొంత నిధులతో అన్నా క్యాంటీన్ ద్వారా
# పేదల ప్రజల ఆకలి తీరుస్తున్న కాకర్ల

**వింజమూరు అక్టోబర్ 23సూర్య న్యూస్** మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గము లోని వింజమూరు మండల కేంద్రములో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ గారి సొంత నిధులతో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ద్వారా పేద ప్రజల ఆకలిని తీరుస్తుంది.ఈరోజు 385 వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా 500 మంది పేద ప్రజలు తమ ఆకలిని తీర్చుకున్నారు.



### వేదవతికి పోటెత్తిన వరద...
# రాకపోకలకు అంతరాయం

**హొళగుంద అక్టోబర్ 23 సూర్య న్యూస్:** కర్ణాటక నుంచి ప్రవహించే తుంగభద్ర నది యొక్క ఉపనది అయిన వేదవతి నది ఇటీవల ఎన్నడూ లేనంతగా వరదతో



ముంచెత్తింది.భారీ ప్రవాహం వల్ల ఈ నదిపై మండల కేంద్రాలు, గ్రామాలను అనుసంధానం చేసే వంతెనలన్నీ గల్లంతయ్యాయి.కర్ణాటక రాష్ట్రంలో ఎడతెరిపి లేని వర్షాలతో ప్రాజెక్టులన్నీ నిండిపోవడంతో..దిగువనున్న ఏపీలోకి వరదను విడుదల చేశారు. దీంతో సరిహద్దులోని ఉమ్మడి అనంతపురం కర్నూలు జిల్లాలో వేదవతి, నది ఉధృతంగా ప్రవహిస్తోంది.ఈ ప్రవాహంతో నదిలో వేసిన తాగునీటి పథకాల బోర్లు.. ఇసుకలో నిండిపోయాయి. నది పొడవునా వందల సంఖ్యలో విద్యుత్ స్తంభాలు ప్రవాహంతో వెలిగిపోతూ వచ్చాయి .నది ప్రవాహం అధికంగా ఉండటం వల్ల అటు ఆంధ్ర కర్ణాటక సరిహద్దు ప్రాంతాల రాకపోకలు నిలిచిపోయాయి.ఈ మార్గంలో వేదవతి నదిపై నిర్మించిన వంతెన కూడా శిథిలావస్థకు చేరడంతో.. రాకపోకలు నిలిపేశారు. వేదవతి నదీ పరివాహక ప్రాంతంలో సాగుచేసిన పంటలన్నింటినీ వరద తుడిచిపెట్టుక పోవడంతో..రైతులు తీవ్రంగా నష్టపోయారు.

# గ్రామాల అభివృద్ధి ఎన్డీఏ కూటమి లక్ష్యం

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట అక్టోబర్ 23 సూర్యన్యూస్** రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు.



జగ్గయ్యపేట పట్టణంలోని తాతయ్య నివాసంలో బుధవారం తాతయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని 4 మండలాలకు రూ. 17 కోట్ల రూపాయలు నిధులు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైనట్లు తెలిపారు.నాలుగు మండలాల్లో 40 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, 10 కిలోమీటర్లు డ్రైన్ ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.జనవరి కల్లా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈనెల 26 నుంచి తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు ముఖ్యంగా సహజ మరణానికి కూడా 5 లక్షలు వర్తించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ సభ్యత్వం నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కృష్ణ గుంటూరు జిల్లాల పట్టబద్రులు ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను ఎన్డీఏ కూటమి ప్రకటించినట్లు తెలిపారు. కావున గ్రాడ్యుయేట్ లందరూ తమ ఓటును నమోదు చేసుకొని ఆయన గెలుపు కృషి చేయాలని పిలుపునిచ్చారు.త్వరలోనే నీటి సంఘాల ఎలక్షన్లు జరగబోతున్నట్లు తెలిపారు.త్వరలోనే సొసైటీ ఎలక్షన్ కూడా ఉన్నట్లు చెప్పారు.వైకాపా ప్రభుత్వంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించినట్లు తెలిపారు. మరల ఎన్డీఏ కూటమిలో పల్లెలు అభివృద్ధి బాట పట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు, వడ్లమూడి రాంబాబు, యానాల గోపీచంద్, కానూరి కిషోర్, పొట్టపొంగు బాబురావు, చిట్టూరి సుభాష్, నటుకుల బాబురావు తదితరులు పాల్గొన్నారు.


### వరద బాధితులకు నిత్యవసరాలు పంపిణీ చేసిన...
# జిల్లా కలెక్టర్, జేసి, ఎమ్మెల్యే పరిటాల సునీత

**ఉప్పరపల్లి పంచాయతీలోని 350 కుటుంబాలకు నిత్యవసరాలు**

**కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఓ, ఇతర అధికారులు...కష్టం వస్తే ప్రభుత్వం ఉందన్న నమ్మకం కలిగించాం..ఎమ్మెల్యే సునీత**

**అనంత ఉమ్మడి జిల్లా బ్యూరో అక్టోబర్ 23 సూర్య న్యూస్**







అనుకోకుండా వచ్చిన వరదలతో తీవ్రంగా నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం అండగా నిలిచింది, అనంతపురం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతులు మీదుగా వరద బాధితులకు నిత్యవసరాలు పంపిణీ చేశారు. అనం తపురం రూరల్ మండలం ఉప్పరపల్లి పంచాయతీ పరిధిలోని పలు కాలనీలు వరద నీటిలో మునిగాయి, విషయం తెలుసుకున్న కలెక్టర్, ఎస్పీ, జేసి, పరిటాల సునీత అలాగే ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కాలనీలలో పర్యటించి బాధితులను పరామర్శించారు. అలాగే ఆదుకుంటామని హామీ కూడా ఇచ్చారు. వరద బాధితుల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం నిత్యవసర సరుకులు మంజూరు చేసింది, ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం కాలనీలో కలెక్టర్, వినోద్ కుమార్ జాయింట్ కలెక్టర్, ఆర్డీఓలతో కలసి ఎమ్మెల్యే పరిటాల సునీత నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి బియ్యం 25కిలోలు, కంది బేడలు 1కిలో, పామోలిన్ 1లీటర్, ఉల్లిగడ్డలు 2 కిలోలు, బంగాళా దుంపలు 2 కిలోలు చొప్పున పంపిణీ చేశారు ఇలా 350 కుటుంబాలకు ఈ సాయం అందింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఇది తక్షణసాయంగా బాధిత కుటుంబాలకు అందిస్తున్నామని,పూర్తిస్థాయిలో వారు నష్టపోయిన వాటిని అంచనావేసి త్వరలో ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటిస్తుందని ఆమె తెలిపారు. ప్రజలకు కష్టాలు వస్తే చూస్తూ ఉండే ప్రభుత్వం మాది కాదని, వారిని అన్ని విధాలుగా ఆదుకునేందుకు ఎప్పటికీ ముందు ఉంటుందని తెలిపారు. వరద బాధితులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె భరోసా ఇచ్చారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన

సిఐ. వెంకట రామిరెడ్డి

**ప్యాపిలి అక్టోబర్ 23 సూర్య న్యూస్ :** సామాజిక మధ్యమాల ద్వారా జరిగే మోసాలు, వేధింపులు, బెదిరింపులకు గురికాకుండా ఉండేందుకు సైబర్ నేరాలపై విద్యార్థులు



అవగాహన కలిగి ఉండాలని ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్యాపిలి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం అధ్యర్యంలో సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ మధుసూదన్ కళాశాల విద్యార్థులతో మహిళల భద్రత, సైబర్ నేరాలపై , రోడ్డు ప్రమాదాలు,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. తాత్కాలిక ఆనందాల కోసం ప్రలోభాలకు, ఆకర్షణలకు గురై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. ఉన్నత లక్ష్యాలతో కష్టపడి చదవి విద్య నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. స్మార్ట్ ఫోన్ల వినియోగం పెరిగి పోవడంతో సైబర్ మోసాలు జరుగుతున్నాయని,మోసగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్‌రూల్స్ పాటించాలని, ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఎన్ఎస్ఎస్ పివో నవీన పాటి, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్వాన్ వి.యం భాస్కర రాజు మృతి

**ప్రొద్దుటూరు అక్టోబర్ 23 సూర్య న్యూస్** స్థానిక పట్టణం లోని రామేశ్వరం కు చెందిన ప్రముఖ సాహితీ వేత్త విద్వాన్ భాస్కర రాజు తెలుగు( 78 )బుధవారం మధ్యాహ్నం





శ్వాసకోశ సంబంధిత వ్యాధితో కడప ప్రైవేట్ హాస్పిటల్ లో మృతి చెందారు. విద్వాన్ భాస్కర్ రాజు తెలుగు పండితు డుగా 35 సంవత్సరాలు వివిధ ప్రాంతాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి 2010లో పదవి విరమణ చేశారు.ప్రముఖ పద్య కవిగా పలు సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొని ప్రముఖుల ప్రశంసలను పొందారు. తబల వాయించడంలో అభిరుచికలిగి ప్రముఖ హరికథకు తపలా సహకారం అందించారు .ఆయన రామలింగ శతకం కవితా వినాపం మొదలైన కవిత సంకలనాలను వె లువరి0చారు. భార్య ఒక కుమార్తె, ఇర్వురు కుమారులు ఉన్నారు .గురువారం ఆయన అంత్యక్రియలు తమ స్వగృహం నుండి జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలియజేశారు. భాస్కర్ రాజు మృతి పట్ల కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం ప్రగాఢ సంతాపం తెలిపారు

## కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలుసురక్షితం

**గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం పై అవగాహన కల్పించిన బరోడా బ్యాంక్ అధికారులు**

**సుజాతనగర్ అక్టోబర్ 23 సూర్య న్యూస్** మండలంలో గల 2 ఇంక్లైన్ గ్రామపంచాయతీలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారు బ్యాంక్ ఆఫ్




బరోడా అధికారులు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన ఈ యొక్క కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు ఎలా పనిచేస్తాయో, గ్రామ ప్రజలకు వివరించారు.ఫీల్డ్ ఆఫీసర్ బానోత్ రవీందర్, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అద్భుత మైన బీమా పథకాలు అని ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పీఎం ఎస్బివై) ఈ పథకం కింద రెండు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని దీనికి కేవలం ఒక సంవత్సరానికి 20 రూపాయలు (18 నుండి 70 )సంవత్సరాల వయసు గలవారు చెల్లిస్తే సరిపోతుంది అని, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పిఎం జె జె బి వై) ఈ పథకం కింద రెండు లక్షల రూపాయల బీమా వర్తిస్తుందని అలాగే దీనికిగాను 436 రూపాయలు పాలసీదారులు వార్షికంగా చెల్లిస్తే సరిపోతుంది.వయసు (18 నుండి 50) సంవత్సరాలు గా నిర్ణయించబడింది.గ్రామ ప్రజలు ఈ అమూల్యమైన అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఇటువంటి పథకాలు ప్రవేశపెట్టినందుకు స్థానిక ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ బీమా పథకం దారిద్ర రేఖకు దిగువన ఉన్న సామాన్య, బీద, మధ్యతరగతి ప్రజలు,ప్రతి ఒక్కరు, వారి యొక్క వయసుకు అనుగుణంగా పాలసీని ఎంచుకోవాల్సిందిగా బ్యాంక్ అఫ్ బరోడా అధికారి ఫీల్డ్ ఆఫీసర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బరోడా బ్యాంక్ సిబ్బంది రోహిత్, రాజు, వీరితోపాటుటూ ఇంక్లైన్ పంచాయితీ మాజీ సర్పంచ్ గుగులోతు నగేష్, మాజీ ఉపసర్పంచ్, సింగిరాల రమేష్,గరీబ్పేట మాజీ సర్పంచ్ మాలోత్ రాములు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు
## హోల్ సేల్ మార్కెటింగ్ కల్పించాలి

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు అక్టోబర్ 23 సూర్య న్యూస్** జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు హోల్ సేల్ మార్కెటింగ్ కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



డి ఆర్ డి ఎ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే అంశంపై కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హొళగుంద మండలం నెరణికి గ్రామానికి చెందిన తోటదళ బసవేశ్వర గ్రూపు ఎస్ హెచ్ జి మహిళలు తయారుచేసిన జ్యూట్ బ్యాగులను కలెక్టర్ కు చూపించారు.కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో ఎస్ హెచ్ జి మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే అంశంపై చిత్తశుద్ధితో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.మహిళలు తయారుచేసిన ఉత్పత్తులకు వ్యాపార అవకాశాలు పెరిగే విధంగా లోకల్ మార్కెట్ తో లింక్అప్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రేపటినుండి ఏపీఎంలు కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు పట్టణాల్లో మార్కెట్ ను స్టడీ చేసి ఆయా షాపులు, సూపర్ మార్కెట్ లకు మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను టై అప్ చేయాలని కలెక్టర్ డి ఆర్ డి ఎ పి డి శ్రీధర్ రావును ఆదేశించారు.పది రోజు లోపల ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికను తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే కార్మిక శాఖ సహకారంతో అన్ని షాపులు, సూపర్ మార్కెట్ల యాజమాన్యాలతో ఉత్పత్తులను టై అప్ అంశంపై చర్చించేందుకు ఒక సమావేశం ఏర్పాటు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.అదే రోజున మహిళలు తయారుచేసిన ఉత్పత్తులతో ఒక ఎగ్జిబిషన్ ను ఇక్కడ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ప్రొద్దుటూరు అక్టోబర్ 23 సూర్య న్యూస్** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, దోమల వల్ల వచ్చే వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బుధవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం లో ఈ ఓ పీ ఆర్ డి రామాంజనేయ రెడ్డి , ప్రొద్దుటూరు మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ సంయుక్తంగా పేర్కొన్నారు. ఈ ఓ పీ ఆర్ డి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు వచ్చి ఆగినవి కనుక మండలం లోని పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో వృధా నీరు నిల్వ లేకుండా చూడాలి,నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో అయిల్ బాల్స్ వేయడం వేస్ట్ అయిల్ చల్లడం లాంటి లార్వా దోమల నివారణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.సబ్ యూనిట్



అధికారి మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది సమన్వయం తో కలసి పని చేసి జ్వరాలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సూపర్ వైజర్ వర ప్రసాద్ మాట్లాడుతూ డ్రై డే ఫ్రైడే పాటించడం దోమల వల్ల వచ్చు వ్యాధుల పై ప్రజలను చైతన్య పరచాల్సిన భాద్యత మనందరి పై ఉందని తెలిపారు..ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ బి ఏ వర ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులు రామమోహన్ రెడ్డి రామకృష్ణ అన్ని సచివాలయం ల పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా
## జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆన్లైన్ ఓపెన్ హౌస్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 23 సూర్య న్యూస్** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈ నెల 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నుండి 31వ






తారీకు వరకు జరిగే కార్యక్రమాలను నిర్వహించడంలో భాగంగా ఈ రోజు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ ను ఏర్పాటు చేయడం జరిగింది. కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, కొత్తగూడెం వన్టౌన్ సిఐ కరుణాకర్,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు మరియు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.ఈ ఆన్లైన్ ఓపెన్ హౌస్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలోని విద్యార్థిని,విద్యార్థులకు పోలీస్ శాఖలో వినియోగిస్తున్న ఆయుధాలు,బాంబు డిస్పోజల్ సామాగ్రి,పోలీస్ జాగిలాల ప్రదర్శనతో పాటు వాటి వినియోగం గురించి కూడా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొంతమంది విద్యార్థులు విద్యార్థులు కూడా పాల్గొని ప్రత్యక్షంగా ఈ ఓపెన్ హౌస్ ను వీక్షించారు.ఈ సందర్భంగా కొత్తగూడెం డిఎస్పి మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ చేస్తున్న ఈ కార్యక్రమాల ద్వారా పోలీస్ శాఖ పనితీరు ప్రజలకు,విద్యార్థినీ,విద్యార్థులకు తెలిసే విధంగా జిల్లా ఎస్పీ గారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం పోలీస్ శాఖ ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు.

## ఉదయభానుపై ఆరోపణలు సరికాదు

**జగ్గయ్యపేట అక్టోబర్ 23 సూర్యన్యూస్** రఘుపై దాడి యత్నం విషయంలో జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయభానుపై హత్యాయత్నం ఆరోపణలను జనసేన నాయకులు,



వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, ఆకుల బాజీ, షేక్ సత్తార్ తదితరులు ఖండించారు.ఆకుల బాజీ నివాసంలో బుధవారం వారు మీడియాతో మాట్లాడారు. జనసేనలోకి ఉదయభాను రావటం తట్టుకోలేని కొందరు అడ్డుకు నేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారని, ఉదయభాను వ్యక్తిత్వాన్ని, సమర్థత గుర్తించి పవన్ కళ్యాణ్ జిల్లా పార్టీ బాధ్యతలు అప్పగించారని చెప్పారు.సరిహద్దు దాటి వెళుతున్న ఇసుక అక్రమ రవాణాపై ఎందుకు స్పందించడం లేదని రఘుని ప్రశ్నించారు. రఘు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా బ్లాక్ మెయిలింగ్ చేస్తున్నారని, తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని ఆరోపించారు. వారిలో ఎవరైనా దాడి చేసి ఉండవచ్చని దానిని ఉదయభాను పై నెట్టటం తగదని చెప్పారు. ఉదయభాను జగ్గయ్యపేట నుంచి తెలంగాణకు అక్రమంగా తరలి వెళ్తున్న ఇసుక పై ఫిర్యాదు చేశాకే హత్యా యత్నం ఘటనను తెరమీదకి తెచ్చారని. రఘు పై హత్యాయత్నం జరిగి ఉంటే ఒంటిపై ఒక చిన్న గాయం కూడా లేదేందుకని ప్రశ్నించారు.

### నోముల రఘుకు,బీజేపీకి
## ఎలాంటి సంబంధం లేదు

**బీజేపీ పట్టణ అధ్యక్షుడు గోలి రాఘవ**

**జగ్గయ్యపేట అక్టోబర్ 23 సూర్యన్యూస్** బీజేపీకి నోముల రఘు మూడేళ్ళ కిందే రాజీనామా చేశాడని,ప్రస్తుతం రఘుకు బీజేపీకి ఎలాంటి సంబంధంలేదని పట్టణ బీజేపీ అధ్యక్షుడు గోలి రాఘవేందర్ రావు తెలియ జేసారు.ఈ



మేరకు ఆయన జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి యాంపొంగు రాజాతో కలిసి బుధవారం ఒక వీడియోను మీడియాకు విడుదల చేసారు.ఏ వ్యక్తి మీద దాడి జరిగినా మేము ఖండిస్తున్నాము ఎవరి మీద దాడి జరిగినా అది ఉపేక్షించకూడదు అని భారతీయ జనతా పార్టీ ద్వారా తెలియజేస్తున్నాం.అయితే నోముల రఘు అనే వ్యక్తికి భారతీయ జనతా పార్టీ కి ఎలాంటి సంబంధం లేదు.ఆయన 2021 లోనే పార్టీకి సభ్యత్వానికి మరియు పార్టీలో ఉన్న వారి బాధ్యతలకు అప్పటి బిజెపి జిల్లా అధ్యక్షులకు రాజీనామా సమర్పించారు ఇప్పుడు బిజెపి పార్టీ నాయకులని చెప్పుకోవటం తప్పు. రఘు అనే వ్యక్తికి భారతీయ జనతా పార్టీతో ఎలాంటి సంబంధం లేదని ఆ వీడియోలో స్పష్టం చేశారు.

### అంకిత బ్రెయిన్ ఆపరేషన్ కి ప్రభాస్ అభిమానులు
## జన సైనికులు ఆర్థిక సహాయం అందించడం

**దేవరపల్లి అక్టోబర్ 23 సూర్య న్యూస్** దేవరపల్లి జనసేన పార్టీ తరపున బ్రెయిన్ ఆపరేషన్ చేయించిన అంకిత అనే అమ్మాయి వైద్య ఖర్చుల నిమిత్తం 17500 రూపాయలు అందజేయడం



జరిగినది.అలాగే దేవరపల్లి ప్రభాస్ అభిమానులు ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా అంకిత అమ్మాయికి వైద్య ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు విరాళం ఇచ్చారు.ఈ మొత్తం కలెక్ట్ చేసే విష్యం లో సహకరించిన ప్రతి ఒక్క జనసైనకునికి ధన్వాదాలు.ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు మరియు దేవరపల్లి మండల ఉపాధ్యక్షులు శివనాగ ప్రసాద్,మాదవరపు వెంకటేశ్వరరావు,దాసరి శేషు,దుగ్గిన లీలాకృష్ణ గంగాధర్ నాయుడు,గంటా సురేష్,మన్నేన సతీష్,సిద్దా తాతబ్బాయి,గంటా మహేష్,జుత్తిక మణికంఠ,మదాల సుందర్ సింగ్,జోగి నాగరాజు,జనసైనికుడు మాస్ (ప్రభాస్ అభిమాను)మరియు జనసైనుకులు పాల్గొన్నారు.అలాగే ఈ కార్యక్రమం లో ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శివరాజు, వైస్ ప్రెసిడెంట్ కూనపురాజు సీతారామరాజు, సత్యనారాయణ, విజయరాజు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని
## ఆర్డిటికీ ఎంపి నాగరాజు వినతి


**కర్నూలు బ్యూరో అక్టోబర్ 23 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) సహకరించాలని కర్నూలు ఎంపీ పంచలింగాల నాగరాజు ఆర్డిటీ చైర్మెన్ మోంచొ ఫెర్రర్ను కలిసి కోరారు. ఈ సందర్భంగా ఆయన అనంతపురంలోని ఆర్డిటి కార్యాలయంలో సంస్థ చైర్మన్ ను మర్యాద



పూర్వకంగా కలిసి ఆయనకు గ్రామీణ ప్రాంతాల గురించి మరియు వాటి సమస్యలు గూర్చి వివరించారు. అనంతరం ఎంపీ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఆర్డిటి వారు సహాయ సహకారాలు అందించాలని అభ్యర్థించారు. ప్రధానంగా ట్రస్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి తాగునీటిని అందించాలని అలాగే పాఠశాలలు వైద్యశాలలు ఏర్పాటు చేయాలని విన్నవించారు. దీనికి స్పందించిన ఆర్డిటి సంస్థ చైర్మన్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం తాము ఎల్లప్పుడూ ముందుంటామని, ఎంపీ నాగరాజు విన్నపం మేరకు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమవంతుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# జుజ్జూరు రోడ్డును ఎప్పుడు ఏర్పాటు చేస్తారో చెప్పాలి

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 23 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల పట్టణం లోని జుజ్జూరు రోడ్డు నిర్మాణ విషయంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మొసలి కన్నీరు కార్చిన తంగిరాల సౌమ్య మరియు టిడిపి నాయకులు అధికారం వచ్చిన తర్వాత ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలని బీఎస్పీ నందిగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కంచికచర్ల ఎంపిటిసి బర్రె ఉదయ్ కిరణ్ స్థానిక ఎమ్మెల్యే కి బుధవారం లేఖను విడుదల చేశారు ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురికాబడిన జుజ్జూరు రోడ్డు తాము అధికారంలోకి వచ్చిన పిమ్మట యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తామని హామీ ఇచ్చి నేడు ఏమి పట్టనట్లుగా అధికార టిడిపి మహాకూటమి ప్రభుత్వాలు గాఢ నిద్రలో ఉన్నాయని వెంటనే మేల్కొని ప్రజల యోగక్షేమాలు పట్టించుకోవాలని ఉదయ్ కిరణ్ పేర్కొన్నారు కంచికచర్ల మండల కేంద్రంలో రెండు రాష్ట్రాల ప్రజలు రోజు కొన్ని వేల మంది తమ యొక్క పనులు, ఉద్యోగాలు వ్యాపారాలు నిమిత్తం ఈ రోడ్డు నందు రాకపోకలు నిర్వహిస్తుంటారు అటువంటి రోడ్డు స్థానిక బస్టాండ్ నుండి భావన థియేటర్ వరకు అస్తవ్యస్తంగా ఉన్నదని పెద్ద పెద్ద గోతులు పడి చెరువులను కాలువలను తలపిస్తున్న విషయం ప్రజలకు తెలిసిందే. అటువంటి రోడ్డుకు మరమ్మతులు చేసి ప్రజలకు మౌలిక వస్తువులను పెంచాల్సింది పోయి గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది అని ఇప్పటి అధికార టిడిపి మహాకూటమి ప్రభుత్వాలు కూడా కళ్ళు మూసుకుపోయి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఉదయ్ కిరణ్ లేఖలో పేర్కొన్నారు అధికారం వచ్చి వంద రోజులు దాటినప్పటికీ ఇంకా ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో తీర్చడంలో అధికార టిడిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఉదయ్




అన్నారు కనీసం ఇప్పటికైనా మొద్దు నిద్రను వీడి రోడ్డును తక్షణమే ఏర్పాటు చేయాలని ఉదయ్ కిరణ్ డిమాండ్ చేశారు అధికారం వచ్చిన దగ్గర నుండి ఇసుక మీద మద్యం సిండికేట్ మీద లిక్కర్ మీద పెట్టిన శ్రద్ధ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కూడా పెట్టాలని ఉదయ్ అన్నారు.ఇకనుండి ప్రతి సమస్యలను నియోజకవర్గ వ్యాప్తంగా బహిరంగ లేఖల ద్వారా స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని పోతానని అట్టి సమస్యలను పరిష్కరించి ప్రజల పాలన రక్షించి వారి పక్క నిలబడాలని ఉదయ్ విజ్ఞప్తి చేశారు నీటి మీద రాతలు రాసే గుడ్డి ప్రభుత్వాలు కాకుండా ప్రజల ప్రాణాలను కాపాడే ప్రజాస్వామ్య ప్రభుత్వాలు రావాలని ఉదయ్కిరణ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

సూర్య
గురువారం 24 అక్టోబర్, 2024

# రూ 25 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం

## అభివృద్ధి సంక్షేమమే మా అజెండా ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్

**తుగ్గలి అక్టోబర్ 23 సూర్య న్యూస్** పత్తికొండ నియోజకవర్గం లో అన్ని గ్రామాలలో అభివృద్ధి,సంక్షేమమే మా అజెండా అని ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ పేర్కొన్నారు.





బుధవారం మండల కేంద్రమైన తుగ్గలి లో రూ 25 లక్షల తో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ ప్రారం భించారు. ఈ సందర్భంగా తుగ్గలికి వచ్చిన ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ కు టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి, శాలివాహన ఫెడరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి, సర్పంచు రవి లు బాణాసంచి కాల్చుతూ మేల తాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని గ్రామాల లో పండగ కళ వచ్చిందన్నారు.రాష్ట్రంలోనే అన్ని గ్రామాల లో 4,500 కోట్ల రూపాయల తో 30 వేల అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.రూ 3 వేలు గా ఉన్న పింఛన్ ను రూ 4 వేలు కు పెంచి,ఇంటి వద్దనే పింఛన్ లబ్ధిదారుల కు ఇవ్వడం జరుగుతుందన్నారు.అన్ని గ్రామాలలో మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి, మాజీ వైస్ ఎంపీపీ విజయభాస్కర్,సర్పంచ్ రవి, పగిడిరాయి ఈశ్వర రెడ్డి, జొన్నగిరి మిద్ద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా

# గ్రామసభలో నిర్వహణ

**- తహాశిల్దార్ కె.సతీష్ కుమార్**






**హొళగుంద అక్టోబర్ 23 సూర్య న్యూస్:** రైతుల భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ గ్రామ సభల నిర్వహిస్తున్నామని తహసిల్దార్ కె.సతీష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా బుధ వారం మండలంలోని ముద్దట మాగి గ్రామంలో రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కా రానికి రెవిన్యూ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో రైతుల భూ సమస్యల పరిష్కారానికి దరఖా స్తులను స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వీలైనంత త్వరగా రైతుల సమస్యలను పరిష్కారం దిశగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నిజాముద్దీన్, రీ సర్వే డిటి ముకుందరావు, వీఆర్వోలు ప్రహల్లద, నాగరాజు, సచివాలయం సర్వేయర్ లు, సిబ్బంది, గ్రామస్తులు తిమ్మారెడ్డి, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా కబాడీ టీం కి సెలెక్ట్ అయిన

# విద్యార్థికి అభినందనలు

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 23 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కబడ్డీ టీం కి



గండ్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న సాధ నాల నాగరాజు అనే విద్యార్థి ఉమ్మడి కృష్ణాజిల్లా కబడ్డీటీంకు ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు అనంతపురం జిల్లాలో జరుగుతాయని ఉమ్మడి కృష్ణాజిల్లా టీం సెలక్షన్స్ లో కబడ్డీ టీంకు 16 మందిని ఎంపిక చేయడం జరిగిందని అందులో గండ్రాయి పాఠశాల పదవ తరగతి విద్యార్థి సాధనాల నాగరాజు ఎంపికవటం అభినందనీయమని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.రాబోయే అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల్లో నాగరాజు రాణించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమం నందు ఉపాధ్యాయులు మహేశ్వర వెంకటేశ్వరరావు వరప్రసాద్ లలితాంబ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ కల్పించాలని కేంద్రమంత్రి

# కిషన్ రెడ్డిని కోరిన నోముల రఘు

**జగ్గయ్యపేట ఆక్టోబర్ 23 సూర్యన్యూస్** జగ్గయ్యపేటలో తనపై పై జరిగిన హత్యాయత్నాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వివరించినట్లుగా నోముల రఘు



తెలియజేసారు.సామినేని ఉదయ భాను నుంచి తనకు రక్షణ కల్పిం చాలని, తనపై దాడి చేసిన, చేయించిన వారందరి పైన కఠిన చర్యలు తీసుకొనిఅరెస్టు చేయా లని, రౌడీ షీట్లు ఓపెన్ చేయాలని కిషన్ రెడ్డిని కోరినట్లుగా రఘు తెలిపారు.రాష్ట్ర డిజిపి తో మాట్లాడుతానని ఆయన హామీ ఇచ్చినట్లు కూడా తెలియజేసారు.మంగళవారం సాయంత్రం తాను ఇంటినుండి చిల్లకల్లు వైపు వెళుతుండగా తనను కత్తులు ,కర్రలతో నలుగురు వ్యక్తులు వెంబడించారని,తాను వారి బారినుండి తప్పించుకుని ప్రాణాలు కాపాడుకున్నానని నోముల రఘు స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చాడు.సామినేని ఉదయభాను అనుచరులే ఈ దాడికి పాల్పడి ఉంటారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు. విచారణ జరిపి న్యాయం చేస్తానని రఘు తరపున మద్దతుగా వచ్చి స్టేషన్ వద్ద బైఠాయించిన వారికి ఎస్సై వెంకటేశ్వరరావు సర్ది చెప్పి పంపించారు.రఘు బీజేపీలో ఇదివరలో చాలా క్రియాశీలకంగా పనిచేశారు.మంచి బాధ్యతలు కూడా నిర్వర్తించారు.బీజేపీ అధినాయకత్వంతో మంచి సంబంధాలున్నాయి. సామినేని ఉదయభాను చేస్తున్న కార్యకలాపాలపట్ల సమాజ హితం కోరి మాట్లాడినందుకే తనపై హత్యాయత్నానికి పాల్పడ్డారని కిషన్ రెడ్డికి తాను తెలియజేసి రక్షణ కోరినట్లుగా రఘు తెలియజేసారు.

# వ్యవసాయ డీలర్లకు దేశీ ధ్రువపత్రాల పంపిణీ

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 23 సూర్య న్యూస్** వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన డీలర్లు తప్పనిసరిగా డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఇన్పుట్ (దేశీ) ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం చుంచుపల్లి మండలం రామవరం రైతు వేదిక నందు ఏడవ బ్యాచ్ దేశీ సభ్యుల ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిధిలో40 మంది వ్యవసాయ, అనుబంధ రంగాల డీలర్లకు దేశీ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. వీరందరూ 48 వారాల పాటు శిక్షణ పూర్తి చేసుకున్నారు.దీనిలో భాగంగా 7వ బ్యాచ్లో జిల్లాలోని 40 మందికి శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వ్యాపారం చేస్తున్న వారికి దేశీ పేరుతో 12 నెలల డిప్లమో కోర్సు నిర్వహిస్తున్నామన్నారు. వ్యవసాయశాఖలో పనిచేసిన అనుభవజ్ఞులైన అధికారులు, శాస్త్రవేత్తలతో వారానికి ఒకరోజు చొప్పున (ఆదివారం) 48 వారాల శిక్షణ ఇస్తున్నామన్నారు. వాతావరణ పరిస్థితులు గురించి భూసార పరిరక్షణకు చేపట్టవలసిన చర్యలను, నీటి యాజమాన్యం గురించి సభ్యులకు కలెక్టర్ వివరంగా తెలిపారు. దేశీ





సభ్యులు శిక్షణలో నేర్చుకున్న విషయాలను రైతాంగానికి తెలియపరచి సేంద్రీయ పద్ధతుల ద్వారా పంటలు పండించాలని, ఎప్పుడూ ఒకే పంట మీద ఆధారపడకుండా రైతులకు ఎక్కువ ఆదాయం అందించే మునగ, వెదురు, కూరగాయ పంటలైన టమాట, బెండ మరియు దోశ తదితర పంటలను సేంద్రీయ పదార్థాలైన పచ్చి రొట్టె ఎరువులు, బయో ఫెర్టిలైజర్స్ (జీవన ఎరువులు) ఎక్కువగా వినియోగించి ప్రజలకు ఆరోగ్యమైన పంటలు అందించి తద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని అన్నారు. రసాయన ఎరువులు తగ్గించే విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధ్రువపత్రాలు అందుకున్న దేశీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మాట్లాడుతూ సభ్యులకు మునగ సాగు మరియు దాని ద్వారా వచ్చే ఆదాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అగ్రికల్చర్ ఆఫీసర్ డేవిడ్ జయపాల్ దేశి వ్యవసాయ కోర్సు శిక్షకుడు, జి దీపక్ మండల వ్యవసాయ అధికారి జూలూరుపాడు, రాజేశ్వరి మండల వ్యవసాయధికారి చు%శీ%చుపల్లి , రంజిత్ టెక్నికల్ అసిస్టెంట్ మరియు డీలర్లు పాల్గొన్నారు.

# గౌరీపట్నం లో భూ సర్వే గ్రామసభ



**దేవరపల్లి అక్టోబర్ 23 సూర్య న్యూస్** గౌరీపట్నం రెవిన్యూ గ్రామానికి సంబందించి, గౌరీపట్నం గ్రామం లో జరిగిన రీ - సర్వే భూ సమస్యల గ్రామ సభ జరిగింది. ఈ కార్యక్రమం నకు తహసీల్దార్ మండల సర్వేయర్ ఆర్ ఐ పంచాయతీ సెక్రటరీ, సర్పంచ్, వీఆర్వోస్ గ్రామ సర్వేయర్లు,గ్రామ రైతులు, హాజరు అయినారు. బుధవారం సర్వేకు సంబందించిన పిర్యాదు లు 80 రెవిన్యూ కు సంబందించి 5, దరఖాస్తులు వచ్చినవి. వాటిని త్వరలో పరిస్కారం చేస్తాము అని చెప్పడం జరిగింది.

# విద్యార్థికి ఆర్థిక సహాయం అందచేత


**దేవనకొండ అక్టోబర్ 22సూర్య న్యూస్** మండల కేంద్రానికి చెందిన పి.మెహబూబ్ చిన్న టీ స్టాల్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు అతని రెండవ కుమార్తె పి.కౌసర్ భాను 8వ



తరగతి జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు చదువుతోంది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పరీక్షలు చేయించగా క్యాన్సర్ వ్యాధిగా నిర్ధారించారు ఆర్థికంగా వారి కుటుంబం చాలా వెనుకబడి ఉంది ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించిన ఖర్చులు మందులకు కూడా అవసరమయ్యే డబ్బు లేక ఎవరిని అడగలేక ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సరస్వతీ విద్యానికేతన్ సిబ్బంది మరియు యాజమాన్యం తమ వంతు సహాయంగా 15000 ఆర్థిక సాయం అందజేశారు.ఆ విద్యార్థికి ఆరోగ్యం కుదుటపడే వరకు తగిన ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని వారుకోరారు.మండల ప్రజలు ఆర్థిక సహాయం అందజేసిన వారి ని అభినందనలు తెలియజేశారు.

# సమాజ సేవలో మీకోసం...

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 23సూర్య న్యూస్** ప్రతిఫలాపేక్ష లేకుండా నిస్వార్ధంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మీ కోసం స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు



అభినందనీయమని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్. అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో 'మీకోసం' సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ సంఘజీవి అయిన మనిషి ఈ సమాజం తనకు ఏమిచ్చిందని కాకుండా తాను సమాజానికి ఏమి చేయగలనని ప్రశ్నించుకోవాలని అన్నారు.ఆ దిశగా దినసరి వేతనం సంపాదించే యువకులు తమ సంపాదనలో కొంత శాతాన్ని సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయడం అభినందనీయమని అన్నారు.సంఘ అధ్యక్షులు పిల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శివ, సందీప్, బాబి ,వెంకీ, అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్బంగా

# ఓపెన్ హౌస్ ప్రదర్శన

**మహబూబాబాద్ అక్టోబర్ 23 సూర్య న్యూస్:** మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకెన్ ఆదేశానుసారం పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బుధవారం బయ్యారం పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు .ఇందులో బయ్యారం జూనియర్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. వారికి పోలీస్ స్టేషన్ లో నిర్వహించే విధులు గురించి సీఐ రవి కుమార్ అవగాహన



కార్యక్రమం నిర్వహించడం జరిగింది.చట్టాలు, ఆయుధాల మీద అవగాహన కోసం బయ్యారం పోలీసుల వినూత్న ప్రయోగం చేశారు. ఓపెన్ హౌస్ ప్రదర్శన ఏర్పాటు చేసి.. విద్యార్థులకు చక్కటి అవకాశాన్ని కల్పించారు.వాస్తవానికి శాంతిభద్రతలు కాపాడటం కోసం పోలీస్ డిపార్ట్మెంట్ ఎంతో కష్టపడుతుంది. వాళ్లు వేసుకున్న యూనిఫామ్ వాళ్లకు గౌరవం అయితే.. చేతిలో పట్టుకునే ఆయుధమే వాళ్ల బలం. పోలీసులు వాడే ఆయుధాలతో పాటు అనేక పరికరాలు.. ఎలా ఉంటాయి. అవి ఎలా పనిచేస్తాయనేది తెలుసుకోవాలని చాలామందికి ఆసక్తి ఉంటుంది. బయ్యారంలోని పోలీస్ ఓపెన్ హౌస్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. పోలీసులు వాడే ఆయుధాలు, కవచాలు, ఆధునిక సాంకేతిక పరికరాలను ప్రదర్శించారు. వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ఎస్ఐ. తిరుపతి,గార్ల ఎస్ఐ. జినత్ కుమార్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబా కు ఘన నివాళి

**దేవరపల్లి అక్టోబర్ 23 సూర్య న్యూస్ :** ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా కు ఘన నివాళి తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం దుద్దుకూరు లో ప్రగతిశీల కార్మిక సమాఖ్య




ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబాకు నివాళులర్పించడం జరిగింది. ప్రొఫెసర్ సాయిబాబా అమలాపురం దగ్గర ఒక గ్రామంలో జన్మించాడు డిగ్రీ వరకు అమలాపురంలో చదువుకుని ఉన్నత విద్యా కోసం హైదరాబాదు వెళ్లి విద్యార్థి దశ నుండే అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించాడు ఆల్ ఇండియా పీపుల్స్ రెసిడెన్సి ఫోరం ఏ ఎల్ పి ఆర్ ఎఫ్ సంఘానికి జాతీయ కార్యదర్శిగా కూడా పనిచేశాడు ప్రస్తుతం ఢిల్లీ యూనివర్సిటీలో ఇంగ్లీష్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు సాయిబాబా ఆదివాసీల పక్షాన దళిత పీడిత వర్గాల ప్రక్షాన హక్కుల కోసం పోరాడాడు 2014 సంవత్సరంలో మోడీ ప్రభుత్వం ఆయనను ఊపా చట్టం పేరుతో అక్రమంగా ఎన్ఐఏ పోలీసుల అరెస్టు చేసి మహారాష్ట్రలోని గడ్చిరోలి లో సంబంధం లేని కేసులో ఇరికించి 90 శాతం వికలాంగుడైన సాయిబాబాను నాగపూర్ జైల్లో అండా సెల్ లో 10 సంవత్సరాలు పాటు చెయ్యని నేరానికి శిక్ష అనుభవించాడు 2024 మార్చి నెలలో ఆయన నిర్దోషిని ముంబై హైకోర్టు కేసును కొట్టి వేసింది కొద్ది కాలానికి అక్టోబర్ 12వ తేదీన మృతి చెందారు ఆయనది సహజ మరణం కాదని రాజ్యం చేసిన హత్య అని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము సాయిబాబా భౌతికంగా లేకపోయినా ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ప్రజల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే మస్తాన్, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మెరుపో జాన్ రాజ్, వేమన ఫౌండేషన్ ఆచంట వరప్రసాద్, ప్రగశీల కార్మిక సమాఖ్య సభ్యులు ఏడుకొండలు, హుస్సే ప్రసాద్, సుబ్రహ్మణ్యం, అనిల్, కరీం తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి తీరని గర్భశోకం నార్కేట్ మిల్లి పాలెం గ్రామంలోవిషాదం

**ఆత్రేయపురం అక్టోబర్23 సూర్య న్యూస్:** తల్లికి తీరని గర్భశోకం మిగిలింది. మండలంలో నార్కెడిమిల్లి గ్రామ శివారు నార్కెడిమిల్లిపాలెంలో ఘోరవిషాదం నెలకొంది. ఆదివారం మూడు గంటలకు స్నేహితులతో 14 సంవత్సరాల పిల్లి అభిషేక్ తాతయ్య అమ్మమ్మ దగ్గర నాకేడిమిల్లిపాలెంలో ఉంటూ అంకంపాలెం ఆదిత్య స్కూల్లో చదువుకుంటున్నాడు. తల్లి బతుకు తెరువు కోసం గల్ఫ్ దేశం కువైట్ వెళ్ళింది. రెండు సంవత్సరాల నుండి ఇల్లు నిర్మించుకుని కొన్ని అప్పులు ఉండడంతో నెల రోజుల కిందట తిరిగి కువైట్ వెళ్ళింది. ఆమెకు పాప బాబు సంతానం, ముందు కొన్ని సంవత్సరాల కిందట పాప భర్త చనిపోయాడు. ఉన్న ఒక కొడుకుతో ఉంటూ గల్ఫ్ దేశాలకు వెళ్ళింది.అయితే అమ్మమ్మ తాతయ్య దగ్గర ఉన్న అభిషేక్ ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటల స్నేహితులు తో కలసి గోదావరి నది ప్రాంతానికి ఆడుకోవడానికి వెళ్ళాడు. ఆడుకుంటూ ప్రమాదవశాత్తు గోదారి నదిలో మునిగిపోయాడు, స్నేహితులు చూసి కేకలు వేయడంతో ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు గోదావరి నదికి వెళ్లి వెతికి చూశారు. అప్పటికే జరిగే నష్టం



జరిగిపోయింది. అదే రోజు ఆదివారం నుండి వెతకగా మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో చేపల వేటాడుతున్న ఒక వ్యక్తి మృతి దేహం కాకరపర్రు గోదావరి నది ఒడ్డున ఉందంటూ సమాచారం ఇవ్వడంతో మృతదేహం ప్రదేశానికి చేరుకొని కుటుంబ సభ్యులకు అప్పగించారు. అయితే ఆ తల్లి ఇద్దరు సంతానం, పాప బాబు, ముందు అనారోగ్యంతో 4 సంవత్సరాల కూతురిని పోగొట్టుకొని, విషాదంలో ఉండక కొంత కాలానికి తరువాత భర్తను పోగొట్టుకుంది, మరికొంత కాలానికి ఒక్క గానీ ఒక కొడుకు ఇలా గోదావరి నదిలో మునిగి శవమై తేలడంతో ఆమె రోధించిన రోదన చూసి గ్రామస్తులు కన్నీరు మున్నీరు అయ్యారు. ఇంత దారుణమైన పరిస్థితి ఏ తల్లికి రాకూడదంటూ కుటుంబ సభ్యులు రోధిస్తున్నారు.

## గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకొని
# మాట్లాడు జాగ్రత్త..!

**అనంత టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి**

**అనంత ఉమ్మడి జిల్లా బ్యూరో అక్టోబర్ 23 సూర్య న్యూస్** సూపర్ 6వ్యక్తి ఎవరో– లోఫర్ వ్యక్తి ఎవరో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు తెలుసు గోరంట్ల మాధవ్, నారా చంద్రబాబు



నాయుడు,ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను లోఫర్ సిక్స్ పథకాలని అంటావా? ఎంత అహంకారం?? ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను అవమానిస్తావా గోరంట్ల మాధవ్?ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లో ఉండేటువంటి మహిళ మీద భారం పడకూడదని సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ ఇచ్చేటువంటి పథకాన్ని లోఫర్ సిక్స్ పథకము అని అంటావా? స్త్రీలు అందరికీ నెలకు 1500 రూపాయలు ఇచ్చే పథకాన్ని లోఫర్ సిక్స్ పథకం అని అంటావా?ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలందరికీ తల్లికి వందనం కింద 15000 ఇచ్చే పథకాన్ని లోఫర్ పథకం అని అంటావా?ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండే రైతులకు అన్నదాత సుఖీభవ కింద 20వేల రూపాయలు ఇచ్చేటువంటి పథకాన్ని లోఫర్ సిక్స్ పథకమని అంటావా?నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చే పథకాన్ని లోఫర్ సిక్స్ అని అంటావా,3000 పెన్షన్ నుండి 4000 పెన్షన్ ఇచ్చినటువంటి పథకాన్ని లోఫర్ సిక్స్ పథకమని అంటావా? మహిళలందరికీ ఉచితంగా ప్రయాణం కల్పించేటువంటి పథకాన్ని లోఫర్ సిక్స్ పథకము అంటావా? నిరుద్యోగులకు నెలకు 3000 ఇచ్చేటు వంటి పథకాన్ని లోఫర్ సిక్స్ పథకం అని అంటావా?ఇలాంటి చౌకబారు మాటలు మరోసారి మీడియా సమావేశంలో మాట్లాడితే అనంతపురం జిల్లాలో తిరగలేవ్ మాధవ్ అంటూ అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి,ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# దివ్యాంగులకు ప్రభుత్వం చేయూత

**- ఉపకరణాలకు సిఫారసు**

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 23 సూర్య న్యూస్:** దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా చేయూతనందిస్తూ వారికి అవసరమైన ఉపకారణాలను సిఫారసు చేస్తున్నట్లు ఎంపీడీవో



రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక సచివాలయంలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ఆధ్వర్యంలో దివ్యంగుల కోసం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దివ్యాంగుల వైకల్యాన్నిబట్టి వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉపకరణాలు అవసరమో వాటిని గుర్తించి ఆ ఉపకరణాల కోసం సిఫారసు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే వారికి యుడి. ఐడి కార్డుల కోసం సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యులు గంగాభవాని, సాయి పూజిత ఆలూరు ఐఈఆర్టి రాందాస్ తదితరులు పాల్గొన్నారు.


## లంగుపర్తి ఆశ్రమ యూపీ పాఠశాలను సందర్శించిన జడ్పీటిసి



**అనంతగిరి అక్టోబర్ 23 సూర్య న్యూస్** మండలంలో గల లంగుపర్తి గవర్నమెంట్ యూపి పాఠశాల సందర్శించి అనంతగిరి జెడ్పిటిసి డిసరి గంగరాజు ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు ఇంగ్లీషు పాఠ్యాంశాలను చదివించారు. విద్యార్థులు చురుకుగా బాగా చదువుతున్నారని ప్రశంసించి విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందించడానికి సాయి శక్తులకు కృషి చేయాలని ఉపాధ్యాయులను మంగళవారం సూచించారు.

## పక్షులువాలని చెట్లతో ప్రజారోగ్యం పాడవుతున్నా
# పట్టించుకోని నగర పాలక సంస్థ

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 23 సూర్య న్యూస్** జిల్లా కేంద్రంలో డిప్యూటీ సిఎం సమీక్ష ఆదేశాలు బేఖాతర్ హైకోర్టు స్పందించినా పట్టించుకోని ప్రభుత్వం ప్రతి చెట్టుకు



ప్లకార్డులు కట్టి నిరసన చేపడతా మంటున్న పౌరసంక్షేమ సంఘం జిల్లాకేంద్రంలో ప్రజలకు అనారో గ్యకరంగా పర్యావరణానికి హానికరం గా వున్న కోనోకార్పస్ ఏడాకుల చెట్లు తొలగించకుండా నగర పాలక సంస్థ చేస్తున్న నిర్లక్ష్యం అత్యంత దురదృష్టకర మని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు ఒక ప్రకటనలో నిరసన వ్యక్తం చేశారు. పక్షులు వాలని చెట్లు మానవాళి కి ఉపయోగం లేదని హైకోర్టు సైతం పేర్కొన్న ప్పటికీ కోనో కార్పస్ చెట్లు ఏడాకుల చెట్లు నరకకూడదని దాఖలైన కేసును ధర్మాసనం కొట్టి వేసినప్పటికీ దెయ్యం చెట్లను తొలగించే చర్యలు తీసుకోవడం లేదన్నారు. నగరంలో 35వేల విషపూరిత చెట్లు వుండగా వాటిని తొలగించి వేప వంటి మొక్కలు నాటించే ప్రక్రియ చేపట్టలేక ప్రజల ఆరోగ్యాలను గాలికొదిలేసి చేతులెత్తేయడం తగదన్నారు. గత కమీషనర్ వెంకట్రావు బోట్ క్లబ్ పార్కులో వీటిని తొలగించగా ఆయన బదిలీ తరువాత వాటి జోలికి వెళ్ళడం లేదన్నారు. అంచెలంచెలుగా తొలగించాల్సిన ప్రణాళిక చేపట్టక పోతే డిప్యూటీ ముఖ్యమంత్రి ఫోటోతో తొలగించాల్సిన ఆదేశాల ప్రకటన ప్లకార్డులను ప్రతి కోనో కార్పస్ ఏడాకుల చెట్లకు నిరసనగా తగిలిస్తామని రమణరాజు పేర్కొన్నారు. ఆరంభ శూరత్వంగా ప్రహసన ప్రాయంకావడం పట్ల ఎందుకు తొలగించ లేకపోతున్నారో ప్రకటన ద్వారా ప్రభుత్వం వెల్లడిచేయాలని డిమాండ్ చేశారు. ఏడాకుల చెట్లు వలన శీతాకాలంలో వాటి పుప్పొడి కారణంగా ఉబ్బసం వ్యాధులు అధికం అవుతాయన్నారు. తీవ్ర దుర్గంధం వ్యాపించడం వలన పార్కుల్లో వాకర్స్'భరించ లేరన్నారు. వీటి కారణంగా గర్భిణీలు గర్భస్రావం ఎదుర్కొంటున్న దురదృష్టకర దుస్తితి కూడా వుందన్నారు.అసెంబ్లీలో రాష్ట్ర వ్యాప్తంగా వీటితొలగింపు కోసం ఆరోగ్యకర చర్చ చేయాల్సిన అవసరంవుందన్నారు.

## గ్రామ సభలతో భూ సమస్యలు పరిష్కారం - తహసిల్దారు గోవిందు సింగ్

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 23 సూర్య న్యూస్:** గ్రామ సమస్యలతో రైతులలో నెలకొన్న భూ సమస్యలకు పరిష్కారం దిశగా చర్యలు చేపట్టవచ్చునని కర్నూలు జిల్లా ఆలూరు



మండలం తహసిల్దారు గోవింద్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని తుమ్మల వీడు గ్రామంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రీ సర్వే వల్ల రైతులలో ఏర్పడిన ఇబ్బందులతో పాటు రైతులకు ఏర్పడిన సాంకేతిక సమస్యలుంటే వాటిని గ్రామసభల్లో పరిష్కరించుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ అరుణ జ్యోతి, వీఆర్వో రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు విద్యార్థుల స్వీయ క్రమశిక్షణ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది

**శాసనసభ్యులు వనమాడి కొండబాబు**

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 23 సూర్య న్యూస్** క్రీడలు విద్యార్థులలో స్వీయ క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కాకినాడ జగన్నాధపురం అన్నవరం సత్యదేవ ఉమెన్స్ కాలేజీలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని టైక్వాండ మెన్ అండ్ ఉమెన్ ఇంటర్ కాలేజీ పోటీలను ఎమ్మెల్యే కొండబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడలో జాతి స్థాయి క్రీడాకారులు ఉన్నారని క్రీడలో రాణించి స్పోర్ట్స్ కోటా ద్వారా అనేక ఉన్నతమైన లక్ష్యాలను సాధించి స్థిరపడ్డారని గతంలో టైక్వాండ క్రీడాకారులకు స్పోర్ట్స్ కోట ఉండేది కాదని క్రీడాకారులందరు కోరడంతో టైక్వాండని స్పోర్ట్స్ కోటలో పెట్టాలని కోరడం జరిగిందని ఇప్పుడు టైక్వాండకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు





కేటాయించడం జరుగుతుందని సుమారు రూ. 66 కోట్ల రూపాయలతో కాకినాడ జగన్నాధపురం లోని నూతనంగా స్టేడియంలో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని చాలామంది శరీరం దృఢంగా ఉన్నవారికి కరోనా దగ్గరికి రాలేదని దృఢంగా లేనివారు కరోనా బారిన పడి మరణించారని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి. అనంతలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ ఎం. సువర్చల, ఆదికవి నన్నయ యూనివర్సిటీ అబ్జర్వర్ వర్మ తదితరలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ వసంత లక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ పరిమళారాణి, కోచ్ లక్ష్మణ్, చింత సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంప్లెక్స్ ఎరువులను దుక్కిలోనే వాడాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి**

**నంద్యాల అక్టోబర్ 23 సూర్య న్యూస్** బండి ఆత్మకూరు మండలం లోని ఎర్రగుంట్ల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ను మండల వ్యవసాయ అధికారి స్వాతి



ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి మురళికృష్ణ, ఏ డీ ఏ- రాజశేఖర్ హాజరైనారు. వారు మాట్లాడుతూ రైతులందరికి ఎరువులను భూ పరీక్ష ఆధారంగా వాడాలని, కాంప్లెక్స్ ఎరువులను దుక్కిలోనే వాడాలని, రైతులు అధిక ఎరువులు, పురుగు మందులకు పెట్టే ఖర్చును తగ్గించుకోవాలని సూచించారు. ఈ అధిక వర్షాలకు పొలాలలో నిలబడే అధిక నీటిని తొలగించాలన్నారు. పొగాకు పంటలో 19–19–19 కానీ , కేఎన్ఓ 3 వాడటం వల్ల త్వరగా పంట కోలుకుంటుందని తెలిపారు. అన్ని రైతు సేవా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సాధ్యం కాని టార్గెట్ల కు స్వస్తి పలకాలి

**: ఏఐజిడిఎస్‌యూ**

**మహానంది అక్టోబర్ 22 సూర్య న్యూస్** గ్రామీణ డాక్ సేవక్ లకు నిత్యం వేధిస్తున్న టార్గెట్లను వెంటనే నిలిపివేయాలని ఆల్ ఇండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంగం



ఆధ్వర్యంలో బుధవారం నంద్యాల ఆర్ ఎస్,హెడ్ పోస్ట్ ఆఫీస్ ల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈసందర్బంగా రాష్ట్ర, డివిజన్ నాయకులు మర్రెడ్డి, జమాల్ బాషా, శశి శేఖర్ లు మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ రిపోర్టులో మిగిలి ఉన్న అన్ని సానుకూల సిపార్సులను తక్షణమే అమలు చేయాలన్నారు. జి డి ఎస్ లకు 8గంటల పనిదినాలు కల్పించి డిపార్ట్ మెంట్ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. మెయిల్స్ అదేరోజు డిస్పోజ్ అయ్యే విదంగా అన్ని మెయిల్ ఆఫిసులలో రాత్రి ఏర్పాట్లను చేయాలన్నారు. తపాలా శాఖలో పార్ట్ టైం ఉద్యోగులుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని ,నెలవారీ వేతనం సక్రమంగా అందజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆదినారాయణ,జైలాన్,మధుసూదన్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్ధ్య పనులు సక్రమంగా
# జరిగే విధంగా చూడాలి

**సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి:మున్సిపల్ కమిషనర్ శ్రీ హరి బాబు**

**చిలకలూరిపేట అక్టోబర్ 22సూర్య న్యూస్** పట్టణం లో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందువల్ల వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, ప్రజలు వాటి బారిన





పడకుండా అవగాహన కల్పించాలనీ సచివాలయం సెక్రటరీ లకు మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు సూచనలు చేశారు. బుధ వారం నాడు మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు పట్టణంలోని సంజీవ నగర్ ,శాంతి నగర్ ,అది ఆంధ్ర కాలని , పండరీపురం తదితర ప్రాంతాల్లోపారిశుధ్య పనుల నిర్వహణను పరిశీలించారు,ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల ప్రబలకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని , వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సచివాలయం సిబ్బందికి ఆదేశించినట్లు తెలిపారు . పుర ప్రజలు కూడా ఇళ్ళల్లో పరిసర ప్రాంతాలలో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉండడం వల్ల దోమల లార్వా వృద్ధి చెంది దోమలు వ్యాప్తి చెందుతాయి అన్నారు. నివాస ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచి శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని సచివాలయ సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానాటరీ ఇనస్పెక్టర్ సునీత ,శానాటరీ మేస్త్రీలు , సచివాలయ సెక్రటరీలు తదితరులు ఉన్నారు.

# జ్యుట్ బ్యాగు తయారీ మిషన్ల అందజేత

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 23 సూర్యన్యూస్** డాక్టర్ కే ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రము(కేవీకే) గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ అచ్యుత్ రాజు ఆధ్వర్యంలో జాతీయ వ్యవసాయ పరిశోధన



నిర్వహణ సంస్థ హైదరాబాద్ వారి సౌజన్యంతో జరిగిన నైపుణ్య శిక్షణ కార్యక్రమం ఎకో ఫ్రెండ్లీ సంచుల తయారీ లో భాగంగా జ్యూట్ బ్యాగ్ కుట్టే మిషన్లను నవాబుపేట గ్రామంలో శిక్షణ పొందిన షెడ్యూల్ కులాల మహిళలకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చింతా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంఘటితంగా ఆదాయం పొందాలని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు సమన్వయకర్త అచ్యుత్ రాజు రైతుల మహిళలు మరియు గ్రామీణ యువత కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు, మహిళలకు చేస్తున్న వివిధ రకాల పథకాల గురించి వివరించారు.గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ ప్రభావతి చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి మహిళలకు వివరించారు.ఈ కార్యక్రమంలో జామా ఆనంద్ రావు, గింజుపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆస్పిరేషనల్ బ్లాక్స్ మండలాల్లో నిర్దేశించిన 40 సూచికలను
# సంతృప్త స్థాయిలో వంద శాతం అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు అక్టోబర్ 23 సూర్య న్యూస్ :** ఆస్పిరేషనల్ బ్లాక్స్ (హొళగుంద, మద్ధికెర, చిప్పగిరి) మండలాల్లో నిర్దేశించిన 40 సూచికలను సంతృప్త స్థాయిలో వంద శాతం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆస్పిరేషనల్ బ్లాక్స్ పురోగతి పై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పిరేషనల్ బ్లాక్స్ (హొళగుంద, మద్ధికెర, చిప్పగిరి) మండలాల్లో 40 సూచికల అమలుపై కలెక్టర్ సమీక్షించారు.. వైద్య శాఖకు సంబంధించి గర్భిణీ స్త్రీల నమోదు, ఆస్పత్రుల్లో ప్రసవాలు, బరువు తక్కువగా పుట్టిన పిల్లల శాతం, మధుమేహ పరీక్షలు, హైపర్‌టెన్షన్ పరీక్షలు తదితర అంశాలను 100% సాధించారని, ఈ వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ డిఎంహెచ్ఓను ఆదేశించారు. ఐసిడిఎస్ కి సంబంధించి తీవ్రమైన పోషకాహార లోపం, మితమైన పోషకాహార లోపం ఉన్నటువంటి 5 ఏళ్ల లోపు పిల్లల సంఖ్యను తగ్గించేందుకు కృషి చేయాలన్నారు..తీవ్రమైన పోషకాహార లోపం, మితమైన పోషకాహార లోపం అంశాలపై ఐసిడిఎస్ సిబ్బందికి అవగాహన కల్పించాలని, వారి ద్వారా చిన్న పిల్లల తల్లులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఐసిడిఎస్, వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.ఆర్డబ్ల్యూఎస్ కి సంబంధించి జల్జీవన్ మిషన్





కింద పెండింగ్ లో ఉన్న ఇంటింటికి కుళాయి కనెక్షన్ల ను త్వరితగతిన పూర్తి చేయాలని, ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా తీర్చి దిద్దాలని కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆస్పిరేషనల్ బ్లాక్స్ (హొళగుంద, మద్ధికెర, చిప్పగిరి) మండలాల్లో హౌసింగ్ కి సంబంధించి పురోగతి తక్కువగా ఉందని, త్వరితగతిన పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడి ని ఆదేశించారు.. ఫైబర్ నెట్ కి సంబంధించి ఈ మూడు మండలాల్లో 100% ఫైబర్ నెట్ కనెక్షన్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఫైబర్ నెట్ అధికారులను ఆదేశించారు. మిగిలిన సూచికల పురోగతిపై కూడా కలెక్టర్ సమీక్షించారు.

SDG **ట్రాకింగ్ యాప్ అమలుపై త్వరలో శిక్షణ:–** సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ ను క్షేత్ర స్థాయిలో ట్రాకింగ్ చేసేందుకు ఒక యాప్ రూపొందించడం జరిగిందని ఈ యాప్ అమలుపై క్షేత్రస్థాయి అధికారులకు పది రోజుల్లో శిక్షణ ఇవ్వనున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.. యాప్ ద్వారా 40 సూచికల అమలను ట్రాక్ చేయడం జరుగుతుందన్నారు. తొలుత గర్భిణీ స్త్రీల హీమోగ్లోబిన్ శాతం, బరువు, ఎత్తు తక్కువ ఉన్న పిల్లలు, కిశోర బాలికల హీమోగ్లోబిన్ శాతం పై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు..యాప్ లో ఈ అంశాల ట్రాకింగ్ బాధ్యతలను ఉపాధ్యాయులు, అంగన్వాడి ఉద్యోగులు, మహిళా పోలీసులు, ఏఎన్ఎం లు అప్పగించడం జరుగుతుందన్నారు.. ప్రతి నెల పిల్లలకు ఇచ్చే బాలామృతం, ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్, ఎఎన్ఎమ్ లు వెళ్లి హెల్త్ చెక్ అప్ చేయడం లాంటి వివరాలను, ఫోటోలను యాప్/ పోర్టల్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందని, తదుపరి నెలకు ఏ విధంగా పురోగతి ఉందనే విషయం యాప్ ద్వారా ట్రాక్ చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సిపిఒ హిమ ప్రభాకర్ రాజు, డి ఎం హెచ్ ఓ భాస్కర్ ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మి, హౌసింగ్ పిడి విశ్వనాథ్, ఆస్పిరేషనల్ బ్లాక్స్ మండలాల అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ పిడిఎఫ్ బియ్యం పట్టివేత

**50 కేజీల బస్తాలు 74 స్వాధీనం:టూ టౌన్ సీఐ నాగార్జున**


**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 23 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారిగడ్డ లోని భాగ్యనగర్ కాలనీనందు పోలీస్ పెట్రోలింగ్ వాహనం పెట్రోలింగ్ చేస్తుండగా,త్రిపురారం మండలం రూపుల తండాకు చెందిన పాతులోత్ బాలు సన్నాఫ్ రామకోటి అను వ్యక్తి తన మోటారుసైకిల్ నెంబర్ %టూ 05జుూ% 8826 పై రెండు బస్తాల పిడిఎస్ బియ్యాన్ని తీసుకెళ్తుండగా,పోలీసు వారు పట్టుకుని విచారించగా ఇట్టి వ్యక్తి గత కొంత కాలం నుండి రామచంద్ర గూడెంలో ఒక రూంని కిరాయికి తీసుకొని చుట్టుపక్కల ప్రాంతాలైన బంగారిగడ్డ,రామచంద్ర గూడెం,తాళ్లగడ్డ ఏరియాలో తెల్లరేషన్ కార్డుదారుల వద్ద నుండి పిడిఎస్ బియ్యాన్ని తక్కువ



ధరకు కొనుగోలు చేసి సేకరించి,అట్టి పీడీఎస్ బియ్యాన్ని తన మోటారు సైకిల్ పై తీసుకొని వెళ్లి గదిలో నిలువచేసి అక్కడ నుండి ఇతర ప్రాంతాలకు ఎక్కువ ధరకు అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తూ అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నాడు. ఇట్టి పిడిఎస్ బియ్యాన్ని మిర్యాలగూడ సివిల్ సప్లై అధికారి అయిన నాయబ్ తాసిల్దర్ తన సిబ్బందితో వచ్చి పంచనామ నిర్వహించి 50 కేజీలు గల అట్టి 74 బస్తాలను స్వాదిన పరుచుకున్నారు. అక్రమ పిడిఎస్ వ్యక్తిపై మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేస్ నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగార్జున తెలిపినారు.

## బదిలిపై వెళ్లిన పోలీసులకు ఘనంగా సన్మానం

**నందవరం అక్టోబర్ 23 సూర్య న్యూస్** నందవరం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో కొన్ని సంవత్సరాలుగా విధి నిర్వహణలో భాగంగా కాని స్టేబుల్ గా సేవలు



అందించి ప్రజల సమస్యలను పరిష్కారం చేసి ఉన్నత అధికారుల, ప్రజలను మన్న నలు పొందిన 6 మంది పోలిస్ లు ఏఎస్ ఐ ఆనంద్ , హెడ్ కానిస్టేబుళ్లు - పరమేష్, పోలీసులు ఆంజనేయులు ,మల్లికార్జున,నాగరాజు బదిలీ కావడం జరిగిందని దేశాయ్ నెట్వర్క్ అధినేత,టీడీపి మండల నాయకులు దేశాయ్ గురురాజరావ్ ఆధ్వర్యంలో వారికి కేకు కట్ చేసి శాలువాలతో ఘనంగ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విధినిర్వహణలో బాధ్యతగా పనిచేస్తూ నందవరం మండల ప్రజల ఆదరాభిమానాలు పొందారని అన్నారు. అలాగే ప్రజలతొ స్నేహపూర్వకంగా ఉంటూ మండలంలో క్రైమ్ రేట్ తగ్గించడానికి చాలా కృషిచేశారని, ఇలాంటి పోలిస్ లు మళ్ళీ మా మండలానికి రావాలని ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకొంటున్నారు. ఈ కార్యక్రమంలో దేశాయ్ యూత్ తోట పాండు,శివ, కాలనీ స్కూలు చైర్మన్ శివ, జెసిపి రాజు, దండు వీరేశ్, అబ్దుల్, సజీవ, ఇస్రాయిల్ మరియు దేశాయ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల విధులపై విద్యార్థులకు అవగాహన





**సోమందేపల్లి అక్టోబర్ 23 సూర్య న్యూస్** పోలీసుల అమరవీరుల దినోత్సవం లో భాగంగా అలాగే శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్రపై ఎస్ఐ రమేష్ బాబు విద్యార్థులకు అవగాహన కల్పించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఎఫ్ఐఆర్, సెట్ వినియోగం, లాకప్, సెక్షన్ ల గురించి వివరించారు. ఈసందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో పోలీసు వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

## నవంబర్ 18 నుంచి అయోధ్యలో విశ్వశాంతి మహాయాగం




**తాళ్ళపూడి అక్టోబర్ 23 సూర్య న్యూస్ :** అయోధ్యలో శ్రీ మహానారాయణ దివ్య రుద్ర సహిత శత సహస్ర చండీ విశ్వశాంతి మహా యాగాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ యాగాన్ని నవంబర్ 18 నుంచి జనవరి 1 వరకు 45 రోజుల పాటు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు పాల్గొనే వారు తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు వివరాలకు సెల్: 7780252277 సంప్రదించాలని తాళ్ళపూడి కి చెందిన ఆర్ ఎస్ ఎస్ సభ్యులు తెలిపారు.

## ప్రవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థలు సమయపాలన పాటించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు రాహుల్**

**ప్రొద్దుటూరు అక్టోబర్ 23 సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని ప్రవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థలు ఎక్స్ట్రా క్లాసులో పేర్లతో సమయపాలన పాటించడం లేదు, కావున




వారిపై చర్యలు తీసుకోవాలని, భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు,రాహుల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, పట్టణంలోని ఉన్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వం విద్య విధానాలను పాటించకుండా పోవటం వల్ల విద్యార్థిని విద్యార్థులు మానసికంగా ఇబ్బందికి గురవుతున్నారు, ప్రభుత్వం విధానాల ప్రకారం 9.00 ఏ ఎం నుండి 4.00 పీఎం లోపు పాఠశాల సమయం ఖచ్చితంగా ప్రభుత్వ,ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు సమయపాలన పాటించాలి, కానీ పొద్దుటూరు పట్టణంలోని విద్యా సంస్థలు ఎక్స్ట్రా క్లాసులు, ఎగ్జామ్స్ అనే పేరు తో విద్యార్థిని విద్యార్థులపై మానసికమైన ఒత్తిడిని తీసుకొస్తున్నారు, దీని ద్వారా విద్యార్థుల తో పాటు వారి తల్లిదండ్రులు కూడా భయాందోళనతో ఇబ్బంది పడుతూఉన్నారు, కాబట్టి విద్యా సంస్థల యజమాన్యం విద్యార్థులను ఇబ్బంది కలగకుండా వారి యొక్క యోగక్షణాల్లో చూసుకునే బాధ్యత వారిపై ఉందని,కావున ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎక్స్ట్రా క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థులను ఇబ్బందికి గురి చేస్తున్న, విద్యా సంస్థల పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ ఫ్ ఐ గా డిమాండ్ చేశారు, లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకైనా సమసిద్ధంగా ఉంటామని తెలిపారు.

## సత్య కృష్ణ ఫంక్షన్ హాల్ లో అయ్యప్ప స్వాములకు భిక్ష

**విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస్**





**తూర్పుగోదావరి/ గోకవరం అక్టోబర్ 23సూర్య న్యూస్:** స్థానిక సత్య కృష్ణ ఫంక్షన్ హాల్ లో అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. అయ్యప్ప స్వాములు భిక్షలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గోకవరం మండలంలో అయ్యప్ప మాల ధారణ చేసిన స్వాములందరికీ 41 రోజు పాటు మధ్యాహ్నం పూట భిక్ష ఏర్పాటు చేయడానికి సంకల్పించానని అన్నారు.

## భూ సమస్యల పరిష్కరించడానికి రి సర్వే

**గ్రామాల్లో సదస్సులు :డిప్యూటీ తాసిల్దారు కామేశ్వర్ రెడ్డి**

**మహానంది అక్టోబర్ 23 సూర్య న్యూస్** భూ సమస్యలు పరిష్కరించడానికి రీసర్వే జరిగిన గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తాసిల్దార్ కామేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.



ఇందులో భాగంగానే బుధవారం బొల్లవరం గ్రామంలో రెవెన్యూ సిబ్బందిచే సదస్సు నిర్వహించి రైతుల నుండి భూ సర్వే లో జరిగిన మార్పులు చేర్పులకు సంబంధించిన సవరణలు చేయడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 6 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించడం జరిగిందని ఈనెల 24న గోపవరం 25న మసీదుపురం 26 నంది పల్లె 29న తిమ్మాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఈ సర్వేలో జరిగిన కొన్ని మార్పులు చేర్పులకు సంబంధించి నా వాటిని సవరించడానికి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుబ్బారావు మండల సర్వేయర్ బాషా వీఆర్వో మాధవరావు చలమయ్య, నరసింహులు సర్వేయర్ ల తోపాటు మండల టిడిపి అధ్యక్షులు ఉల్లి మధు గ్రామ నాయకులు కిలారి వెంకటేశ్వర్లు ఇతర గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా హీరో ప్రభాస్ పుట్టిన రోజు వేడుకలు

**అవంతిపురం వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ**

**మిర్యాలగూడ అక్టోబర్ 23 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలో రాజీవ్ చౌక్ రౌండ్ దగ్గర జానీ ఆధ్వర్యంలో హీరో ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవడం



జరిగింది. అభిమానులు కేకులు బానసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో అభిమాని జాని మాట్లాడుతూ ప్రభాస్ కి మిర్యాలగూడ,పట్టణం తరపునుంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరెన్నో ఇట్లాంటి పుట్టినరోజులు జరుపుకుంటూ పెద్ద పెద్ద సినిమాలు చేస్తూ అభిమానులను అలరిస్తూ ఉండాలని ఇంకా పెద్ద స్థాయికి వెళ్లాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభాస్ అభిమానులు వరుణ్, జానీ,శివ,వెంకటేష్,వినోద్, హనుమంత్,అఖిల్ జావిద్ అరుణ్,సాండీ,సాయి,నవీన్, విజయ్, కొండల్, సూర్య, వంశీ, నాగరాజు, గౌస్, నగేష్, సంజయ్, అజ్జు, శ్రీకాంత్, దాసు, పవన్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వూరులో ఆధార్ ప్రత్యేక శిబిరాలు

**కొవ్వూరు అక్టోబర్ 23 సూర్య న్యూస్ :**

తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వూరు అసెంబ్లీ పరిధిలో ఉన్న కొవ్వూరులో ఆధార్ ప్రత్యేక శిబిరాలను మంగళవారం ప్రారంభించమని మున్సిపల్ కమిషనర్ నాగేంద్ర కుమార్ తెలిపి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న ఆధార్ శిబిరాల్లో ఆధార్ కార్డులను నమోదు చేశారు మరియు 24నమునిసిపల్ ఉన్నత పాఠశాలలో 25న ఇందిరమ్మ కాలనీలో ఉన్న 9 వ సచివాలయంలో ఈ శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు కావున మండలానికి చుట్టుప్రక్కలఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ పనితీరుపై అవగాహన సీఐ నాగార్జున**

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 23 సూర్య వెలుగు న్యూస్ :** మిర్యాలగూడ పట్టణ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి. వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులకు పోలీస్



స్టేషన్ సందర్శన అనంతరము వారికి పోలీసు వ్యవస్థ పనితీరు,విధులలో భాగంగా ఉపయోగించే ఆయుధాలు వాటి పనితీరు,డయల్ 100, షీ టీమ్స్, సైబర్ నేరాల గురించి వివరించి పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగర్జున ,ఎస్సై రాంబాబు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## గ్రామ సభలతో సమస్యలు పరిష్కారం

**బండెగురు స్వామి**

**నందవరం అక్టోబర్ 23 సూర్య న్యూస్** గ్రామ సభల ద్వారా గ్రామాల్లో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపి నాయకులు బండేగురుస్వామి





అన్నారు. బుదవారం నందవరం మండలంలోని పూలచింత గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ మహేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బండే గురుస్వామి మాట్లాడుతూ నిర్వీర్యమైన గ్రామాల్లో జవసత్వా లు తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం పల్లె పండుగలు తెచ్చి సర్పంచ్‌లకు ఊతమిచ్చిందన్నారు. గ్రామంలో భూముల రీసర్వేపై సమస్యలను స్వీకరించారు. గ్రామ సభకు గ్రామంలోని రైతులు హాజరై రీసర్వేకి సంబంధించిన పలు సమస్యలను డిప్యూటీ తహసిల్దార్ మహేష్ కు అర్జీ రూపంలో అందించడం జరిగింది. ప్రధానంగా విస్తీర్ణంలో తేడాలు ,భూమి యాజమాన్య హక్కులు నమోదు కాకపోవడం,జాయింట్ పట్టాలు తదితర అంశాలపై ఎక్కువ అర్జీలు రావడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జెర్మియా, మండల సర్వేర్ అక్బర్ బాషా ,విఆర్వోలు, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరంలో నిరుపయోగంగా ట్రాఫిక్ సీసీ కెమెరాలు

**దొంగతనాలకు కార్యకలాపాలకు అడ్డే లేదు..లక్షల రూపాయలు ప్రజాధనం వృధా నిమ్మకి నీరు పెట్టినట్టు పోలీసులు, రెవెన్యూ అధికారులు**

**తూర్పుగోదావరి/ సీతానగరం అక్టోబర్23 సూర్య న్యూస్:** గత ఐదు సంవత్సరాల క్రితం సీతానగరం మండలంలో ఇసుక తవ్వకాలు రవాణా ఇతర ట్రాఫిక్ సమస్యలను పరిశీలించేందుకు , పరివేక్షణ నిమిత్తం ఏర్పాటుచేసిన ట్రాఫిక్ సిసి కెమెరాలు మూలన పడ్డాయి సీతానగరం మండలంలో పురుషోత్తపట్నం, సీతానగరం, రఘుదేవపురం, ముగ్గుళ్ళ గ్రామాల మీదగా మెయిన్ రోడ్డు వెంబడిచేసిన సి సి కెమెరాలు పనిచేయటం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో నాలుగు గ్రామాల్లోని మెయిన్ రోడ్డు మీదగా (పి టి జెడ్) నైట్ విజన్ కలిగిన సీసీ కెమెరాలను లక్షలాది రూపాయలు వ్యయంతో ట్రాఫిక్ పోలీసులు రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేశాన నాటినుండి మూడు సంవత్సరాల వరకు ఈ కెమెరాలు కొంతవరకు పని చేశాయి మిగిలిన రెండు సంవత్సరాలు నుండి ఈనాటి వరకు ఈ కెమెరాలు పనిచేయకపోగా నిరుపయోగంగా మారడం పట్ల స్థానికులు విమర్శలు చేస్తున్నారు. గత రెండు మూడు ఏళ్ల నుండి ముఖ్యంగా రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణా వాహనాలు, మట్టి, గ్రావెల్, ఇసుక, వాహనాలు అక్రమ కలపా వాహనాలు విచ్చలవిడిగా రాకపోకలు సాగిస్తున్నప్పటికీ సంబంధిత ప్రభుత్వ శాఖల కన్ను కప్పి విలువైన సహజ వనరులు అక్రమార్కులు పాల్పడుతున్నారని స్థానికులు ప్రజా సంఘాలు విమర్శిస్తున్నాయి. చాలాసార్లు ఈ అక్రమ వాహనాలు రోడ్డు ప్రమాదాలకు దారితీగా చాలామంది మృతి చెందడంతో పాటు పలువురు గాయాలు అయిన సంఘటనలు



జరిగాయని స్థానికులు గుర్తు చేస్తున్నారు. ఇలా ఉండగా కూటమి ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కావస్తున్నప్పటికీ సీసీ కెమెరాలు ఉపయోగంలోకి తీసుకు రావడం లో ట్రాఫిక్ పోలీసులు, రెవిన్యూ అధికారులు ఇంతవరకు తగిన శ్రద్ధ చూపడం పోవడం వల్ల స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు త్వరలో ప్రభుత్వం ఇసుక కొత్త పాలసీ ప్రారంభ కానున్న క్రమంలో ట్రాఫిక్ పోలీసులు రెవిన్యూ అధికారులు నిరుపయోగంగా మారిన సీసీ కెమెరాలను మరమ్మతులు చేపట్టి వల్ల వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇసుక అక్రమ రవాణా వాహనాల ను, మట్టి, గ్రావెల్, అక్రమ కలప, పిడిఎస్ రైస్ రవాణా వాహనాలను నియంత్రించేలా సంపూర్ణమైన పర్యవేక్షణ కొనసాగించేలా ఈ సీసీ కెమెరాలను పనిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### సూర్యలంక పర్యాటక కేంద్రాన్ని

## పరిశీలించిన ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల అక్టోబర్ 22సూర్య న్యూస్** సూర్యలంక సముద్ర తీరంలో బుధవారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మతో పాటు కూటమి పర్యటించారు. బీచ్ డెవలప్మెంట్ కార్తీక మాసంలో సముద్ర తీరానికి వచ్చే భక్తులకు ఏటువంటి ఇబ్బంది లేకుండా చేయాల్సిన ఏర్పాట్లు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తీరంలో మౌలిక వసతులతో పాటు పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు సలగల రాజశేఖర బాబు, అధికారులు పాల్గొన్నారు.

### అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా

## వ్యాస రచన పోటీలు

**డ్రగ్స్,సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన**



**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 22సూర్య న్యూస్** : మిర్యాలగూడలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్స వాలలో భాగంగా సైనొపస్ కాలేజీ,కాకతీయ స్కూల్ నందు విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం,తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రముగా తీర్చిదిద్దడంలో నా పాత్ర అనే రెండు అంశాలపై వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగార్జున పాల్గొని డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కలిగించడం జరిగింది.

## వానొస్తే నరకప్రాయమే...ఈ రోడ్లు..!

**హొళగుంద - ధణాపురం రోడ్డుపై ప్రయాణం నరకయాతనమే**

**గుంతలతో నీటి కుంటలను తలపిస్తున్న రోడ్లు - ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు, ప్రయాణికులు**

**ప్రభుత్వాలు మారిన మారని రహదారుల తీరు...!**

**హొళగుంద అక్టోబర్ 23 సూర్య న్యూస్:** హొళగుంద – ధణాపురం వయా హెబ్బటం రోడ్డు పాలకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారింది. వానొస్తే నీటి కుంటలతో







చెరువులను తలపిస్తూ నరకప్రాయంగా, అడుగడుగునా గుంతలు ఏర్పడడంతో ఆ రోడ్డుపై ప్రయాణించాలంటేనే వాహనదారులు భయ భ్రాంతులకు గురవుతున్నారు. ఈ రోడ్డు పై వాహనదారులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. రోడ్డు అధ్వానంగా మారడంతో గతంలో ఆర్టీసీ బస్సు సర్వీసులను నిలిపివేయడంతో పాటు, రోడ్డు కోసం పెద్ద ఎత్తున జేఏసీగా ఏర్పడి ఆందోళనలు, రాస్తారోకోలు సైతం చేపట్టిన సందర్భాలు అనేకంగా ఉన్నాయి. విద్యార్థులతోపాటు ఈ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు ఎన్నిసార్లు ధర్నాలు, ఆందోళనలు చేపట్టినా... పాలకులు గాని, సంబంధిత అధికారులు గానీ రోడ్డును మాత్రం బాగు చేసిన పాపాన పోలేదు. మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాటు విధ్యార్థులు, రోగులు నిత్యం వివిధ పనుల నిమిత్తం, విద్యా,వైద్యం కోసం ఈ రోడ్డుపైనే ప్రయాణం చేస్తూ ఆదోనికి నిరంతరం ప్రయాణించాల్సి ఉంటుంది. రైతులు తాము పండించిన పత్తి, వేరుశనగ తదితర పంటలను ఆదోని మార్కెట్ యార్డ్ కు తీసుకెళ్లాలన్నా ఇదే రోడ్డు పై వెళ్ళి సరుకులను అమ్ముకోవాలి. ఈ మండలంలోని పలు గ్రామాల విద్యార్థులు ఉన్నత విద్య కోసం ప్రతిరోజు ఆదోనిలోని వివిధ కళాశాలలకు పాఠశాలలకు వెళ్తున్నారు. అయితే రోడ్డు అధ్వానంగా మారడంతో విద్యార్థులు తమ ఉన్నత విద్యను అర్ధాంతరంగా మధ్యలోనే ఆపేస్తున్నారు. గత ప్రభుత్వంలో రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు అయ్యాయని, ఇదిగో వేస్తాం.. అదిగో వేస్తాం అంటూ పాలకులు కాలం వెలిబుచ్చారే తప్పా రోడ్డు మాత్రం వేయలేదు. ప్రతి రోజూ వందల సంఖ్యలో వాహనాలు ఈ రహదారిపై తిరుగుతున్నప్పటికీ గుంతలు పడి ద్విచక్ర వాహన దారులు ఎన్నో ప్రమాదాలకు గురవుతున్నా పాలకులు, అధికారులలో మాత్రం ఎలాంటి చలనం లేకపోవడం శోచనీయం.ఎన్నో ప్రభుత్వాలు మారినా రోడ్ల పరిస్థితి మాత్రం మారకపోవటంతో ఇంకా రోడ్లు పరిస్థితి ఇంతేనా అన్నట్టుగా ఇక్కడి ప్రజలు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వాన వస్తే ఆ రోడ్డుపై నడవలేమంతే...!** ఇటీవల కురుస్తున్న వరుస భారీ వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతిని మరింత అధ్వానంగా మారడంతో రోడ్డుపై ప్రయాణికులు, వాహనదారులు నానా అవస్థలుపడుతున్నారు. రోడ్డు గుంతలమయమై ఏళ్లు గడుస్తున్నా గాని అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు ఆ రోడ్డుపైన చూస్తూ వెళ్తున్నా మరమ్మత్తులకు నోచుకోరని ప్రజలు, వాహనదారులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని, పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రజలు అంటున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా రోడ్డుకు మహర్దశతో పాటూ , రోడ్లు బాగు చేస్తారా...? లేదా...? ఇలానే కాలం వెళ్ళ తీయాల్సి ఉంటుందా ...వేచి చూడాలి మరి...!

## చెకుముకి లో నందవరం విద్యార్థుల ప్రతిభ

**నందవరంఅక్టోబర్ 23 సూర్య న్యూస్** విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో నందవరం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు విశేష



ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శివరామ్ అన్నారు .మండలస్థాయిలో జరిగిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో ప్రథమ స్థానంలో నిలిచి అక్టోబర్27న జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన నందవరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు కె.శివ,జె.ధనుష్,కె.భీమేష్, లను జనవిజ్ఞాన వేదిక తరుపున ప్రశంసా పత్రం మరియు మెమోంటో విద్యార్థులకు అందజేశారు.జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల నందవరంకె.శివ,జె.ధనుష్,కె.భీమేష్, లనుఉపాధ్యాయులు అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరుపు రిబ్బన్ పెను ప్రమాదం

**లైంగికానికి కండోమ్లే రక్షణ కవచాలు ...ప్రతి ఒక్కరూ గళమెత్తి ఎయిడ్స్ పై పోరాడాల్సిందేనంటూ పిలుపు: డాక్టర్ చైతన్య**



**చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 23 సూర్య న్యూస్** ఎయిడ్స్ వంటి సుఖ వ్యాధులను సూచించే ఎరుపు రిబ్బన్ సమాజానికి పెను ప్రమాదమని డాక్టర్ చైతన్య కుమార్ అన్నారు. బుధవారం ఎర్రవారిపాలెం మండలం, పసుపులేటివారిపల్లి లో కోర్ సంస్థ ప్రతినిధులు హెచ్.ఐ.వి ఎయిడ్స్ వంటి సుఖ వ్యాధులపై పర్యాటకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య కుమార్ మాట్లాడుతూ అసురక్షితమైన లైంగిక విధానాలతోను, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల రక్తాన్ని ఇతరులకు మార్పిడి చేసినా, వారికి వాడిన సిరంజ్ లను ఇంకొకరికి వాడిన ఈ వ్యాధి తప్పకుండా ఇతరులకు సంక్రమిస్తుంద న్నారు. ఎయిడ్స్ వ్యాధి కలిగిన వారు క్రమ రహిత జ్వరముతోను, బరువు తగ్గడం, విరేచనాలు వంటి లక్షణాలను కలిగి ఉంటారన్నారు. క్షణికాల ఆవేశానికి గురైన ఎంతోమంది యువత ఎయిడ్స్ వ్యాధి బారిన పడి, తమ జీవితాలను అర్ధాంతరంగా బుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆమె తన బాధను వ్యక్తం చేశారు. లైంగిక యుద్ధ వీరులకు కండోమ్ లు రక్షణ కవచాలాంటివన్నారు. స్త్రీ,పురుషులు లైంగిక సంపర్కంలో కండోమ్లను తప్పనిసరిగా వాడాలన్నారు.సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ సుఖ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. తమ ఆరోగ్య స్థితిస్థాపకతను గౌరవించేలా రక్త పరీక్షలు చేసుకోవాలన్నారు. ఎయిడ్స్ వంటి భయంకరమైన సుఖ వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త పడాలన్నారు. మలద్వారం ద్వారా జరిగే లైంగిక విధానాలు సుఖ వ్యాధులకు సోపానాలుగా మారుతాయన్నారు. యోని శుభ్రత ను పాటించాలని సూచిస్తూ,సెక్సువల్ ట్రాన్స్మిటెడ్ డిసీజెస్ వంటి సుఖ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోకోర్ ప్రతినిధి విజయ లక్ష్మి, ఎ ఎన్ యం మునిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 28న మంత్రి ఆనం ఆధ్వర్యంలో...

## అనంతసాగరంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక

**అన్ని శాఖల అధికారులు హాజరు కావాలి- జిల్లా కలెక్టర్ ఆనంద్**

**నెల్లూరు/ఆత్మకూరు/అనంతసాగరం అక్టోబర్ 23 సూర్య న్యూస్** ఈనెల 28న అనంతసాగరం మండల కేంద్రంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (PGRS) జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.మంత్రి వర్యులు పాల్గొంటున్న ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజాసమస్యలకు పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్వయంగా పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని కలెక్టర్ చెప్పారు. మండలస్థాయిలో ఎంపిడివో, తహశీల్దార్ ఈ విషయమై ముమ్మరంగా ప్రచారం కల్పించాలని, పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు.అన్నిశాఖల అధికారులు విధిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.

## తండ్రిని హతమార్చిన కుమారుడు

**యాడికి అక్టోబర్ 23 సూర్య న్యూస్** యాడికి సీఐ సంఘటన స్థలాన్ని పరిశీలించి తెలిపిన వివరాల మేరకు మండలంలోని వాసవి కళ్యాణమండపం వెనుక వైపున ఉన్న దారిలో, వర



లక్ష్మినారాయణ, 48 యాడికి నివాసం ఉంటున్న వ్యక్తిని అతని మొదటి భార్య కుమారుడు అయిన కార్తీక్ ఆస్తి విషయంలో తన తండ్రితో గొడవ పెట్టుకొని కత్తితో లక్ష్మినారాయణ ను గొంతు కోసి ఎడమ వైపున ఛాతిలో కత్తితో పొడిచి పక్కనే ఉన్న ఇటుక రాళ్లతో తల పైన కొట్టి హత్య చేశాడని , ఈ హత్య విషయంలో లక్ష్మినారాయణ రెండవ భార్య అయిన రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాడికి పోలీస్ స్టేషన్ నందు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలియజేయడం జరిగింది. అయితే మృతుడి చేతిలో కత్తి ఉండడంతో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి నిజా నిజాలు కేసును పూర్తిగా విచారిస్తేనే విషయాలు బయటకు వస్తాయని చెప్పవచ్చు.

### 19న గ్లోబల్ టూరిజం 2024 అవార్డులు అందుకున్న

## ఆళ్లగడ్డ ఆణిముత్యం శిల్పాచారి వారి పుత్రిక రత్నం

**నంద్యాల/ఆళ్లగడ్డ అక్టోబర్ 23సూర్య న్యూస్** అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక రంగంలో శ్రేష్ఠత, వినూత్న ఆవి ష్కరణలతో కృషి చేసిన సంస్థలు, వ్యక్తులను ఆసియా ప్రైమ్



మీడియా ప్రతిష్టాత్మక గ్లోబల్ టూరిజం అవార్డులతో సత్కరిం చనుంది. ఈ నెల 19న నగరంలోని హొటల్ తాజ్ డెక్కన్ వేదికగా తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అవార్డు లను అందించనున్నారని నిర్వాహకులు తెలిపారు. ఆసియా ప్రైమ్ మీడియా రీసెర్చ్ అండ్ నెట్వర్క్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దివ్య జయరామన్ ఈ అవార్డులకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ ఈ ఏడాది అవార్డుల కోసం థాయ్లాండ్, సింగపూర్, మలేషియా, నేపాల్, లక్షద్వీప్,మాల్దీవులతో సహా దక్షిణాసియా నుంచి దాదాపు 2500 నామినేషన్లు వచ్చాయని తెలిపారు. టూరిజంలో ఇన్నోవేషన్, సుస్థిరత వైపు కృషి చేసిన టాప్ 30 సంస్థలను అవార్డులతో సన్మానించనున్నామని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఫోటోగ్రాఫర్ నాగయ్య మృతి

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 23 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణం అవంతిపురం గ్రామస్తుడు ఫోటోగ్రాఫర్ పొడిసెట్టి నాగయ్య వయస్సు 49 తన మోటార్ సైకిల్ మీద



ఆలగడప నుండి పని నిమిత్తం అవంతిపురం వైపు 17 10 2024 రాత్రి వస్తుండగా రాంగ్ రూట్లో శ్రీశైలం అనే వ్యక్తి టూవీలర్ బైక్ నడుపుతూ ఫోటోగ్రాఫర్ నాగయ్యని ఢీకొట్టడం జరిగింది.తీవ్ర గాయాలు అవ్వడంతో మెరుగైన చికిత్స కోసం నాగయ్యని హైదరాబాద్ తరలించారు.చికిత్స పొందుతూ నాగయ్య ఈరోజు మృతి చెందారు.పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని మిర్యాలగూడ రూరల్ ఎస్సై లోకేష్ తెలిపారు.కేసు దర్యాప్తులో ఉన్నదని పేర్కొన్నారు.

### ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కలిసిన

## మర్కస్ మసీదు అధ్యక్షులు పిఎండి ఉస్మాన్

**శిరివెళ్ల అక్టోబర్ 22సూర్య న్యూస్** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరైన ఆళ్లగడ్డ శాసన



సభ్యురాలు భూమా అఖిలప్రియ ని శిరివెళ్ల మర్కస్ మసీదు అధ్యక్షులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పిఎండి ఉస్మాన్ సార్ మరియు 104 భూత్ ఇన్చార్జి పి వసీం అక్రమ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా దూసుకుపోతున్న ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు శిరివెళ్ళకు రావడం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంలోనే ఎమ్మెల్యే కి పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. 104వ బూత్ పరిధిలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పి ఎం డి ఉస్మాన్ సార్ బూత్ ఇన్చార్జి పి వసీం అక్రమ్,మర్కస్ మసీదు కార్యదర్శి అబ్దుల్ మునాఫ్ ఇర్ఫాన్, అడ్వకేట్ ఖాదూర్, తదితరులు ఉన్నారు.

## మహిళా పీఎస్ లో మహిళ ఆత్మహత్యాయత్నం

**ఏలూరు అక్టోబర్ 22సూర్య న్యూస్** కుటుంబ కలహాలపై పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడబోయిన సంఘటన ఏపీలోని ఏలూరు పట్టణంలో బుధవారం




జరిగింది.ఇంట్లో నిత్యం జరిగే గొడవలతో విసిగి పోయిన ఆ మహిళ ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ కు వచ్చింది.అయితే అక్కడే ఉన్న కుటుంబ సభ్యులతో మళ్లీ గొడవ జరగడంతో తట్టుకోలేకపోయిన ఆమె బాత్ రూంలో మెడకు చున్నీ బిగించుకుని ఆత్మహత్య చేసుబోయింది.అడ్డుకున్న పోలీసులు ఆమెను హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరిలించారు.

# రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ**



**అనంతపురం అక్టోబర్ 23 సూర్య న్యూస్** రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ కోరారు. రైల్వే సమస్యలపై సికింద్రాబాద్, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ని మర్యాదపూర్వకంగా కలిసి రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బెంగళూరు ప్యాసింజర్ ని అనంతపురం వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు వచ్చిన కాపీని కూడా అందజేయడం జరిగింది. రైల్వే జనరల్ మేనేజర్ అతి త్వరలో ప్రారంభిస్తామని ఎంపీకి తెలియజేశారు. రాజధాని ఎక్స్ప్రెస్ ను అనంతపురం స్టేషన్ నందు నిలుపుదలకు చేయుటకు ఎప్పుడు చేస్తున్నారని రైల్వే జీఎంని అడిగి తెలుసుకున్నారు. ఇందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని రైల్వే జనరల్ మేనేజర్ ని కోరి ఉన్నారు.అనంతపురం రైల్వేస్టేషన్లోని లిఫ్ట్ పనులను పూర్తి చేయాలని ఎంపీ తెలియజేశారు. అలాగే అనంతపురం రైల్వేస్టేషన్ డెవలప్మెంట్ ఆక్టివిటీస్ పై త్వరగా చర్యలు తీసుకోవాలని, పనులు పూర్తి చేయాలని కోరారు. కిసాన్ రైల్ ను ప్రారంభించాలని కోరారు.గతంలో ఇచ్చినటువంటి అనేక రైల్వే సమస్యలను సౌత్ సెంట్రల్ రైల్వే, జనరల్ మేనేజర్ దృష్టికి అనంతపురం ఎంపీ తీసుకెళ్లి, తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

## విద్యార్థులకు అవగాహన...
# నిర్వహించిన ఎస్సై లింగన్న

**పుట్టపర్తి రూరల్:** పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ లో బుధవారం పోలీసుల అమరవీరుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన



కార్యక్రమాన్ని ఎస్సై లింగన్న నిర్వహించారు. గోరంట్ల మండలం గుమ్మయగారిపల్లి ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎన్సిసి విద్యార్థులుఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసుల అమరవీరుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పోలీస్ అమరవీరుల త్యాగాలపై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. అనంతరం పుట్టపర్తి రూరల్ స్టేషన్లో రికార్డులను ఏ విధంగా వినియోగిస్తారు, రౌడీ షీటర్లు, ఎఫ్ ఐ ఆర్, స్టేషన్లోని రికార్డులు అరెస్ట్ అయిన వారి వివరాలు, కేసు పెండింగులు విషయాలపై వారికి అవగాహన కల్పించారు. అదేవిధంగా వి హెచ్ ఎస్ సిస్టం గురించి క్లుప్తంగా వివరించారు. నలుగురు విద్యార్థినులతో విహెచ్ఎస్ మిషన్ ద్వారా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు ఒకేసారి సమాచారం ఇవ్వచ్చునని, ఏదైనా దొంగతనం కానీ, లేక అక్రమ రవాణా జరుగుతున్న సమయాల్లో ఒకేసారి జిల్లా అంతటికి సమాచారమిచ్చి నిందితులను గుర్తించవచ్చునని విద్యార్థులకు తెలిపారు. తులత ఎస్సై అందులో మాట్లాడి అనంతరం రిపీటర్ ద్వారా నలుగురు విద్యార్థులను మాట్లాడించారు. అనంతరం స్టేషన్లోని సెల్ గదులు, మ్యాపలు, 9.2 పిస్టల్ గన్ ఏ విధంగా వినియోగించాలి. దానిని వినియోగిస్తే ఏ విధంగా పనిచేస్తుందని తెలియజేశారు. పోలీస్ క్యాడర్లు, తదితర అంశాల పై విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లింగన్నను విద్యార్థులు పలు ప్రశ్నలను అడుగగా వాటిని నివృత్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రిపీటర్ ద్వారా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రసాద్,భరత్ సిబ్బందితోపాటు ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎన్సిసి అధ్యాపకురాలు జరీనా బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిలమత్తూరు ఘటనలో
# మరో నిందితుడి అరెస్ట్

**త్వరత గతిన కేసును చేదించిన శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు.**

**పుట్టపర్తి రూరల్:** చిలమత్తూరు అత్యాచార ఘటనలో ఆరుగురి నిందితులలో ఇదివరకే ఐదుగురిని అరెస్టు చేయడం జరిగిందని అప్పటినుండి పరారీలో ఉన్న చాకలి



శ్రీనివాసులను రెండవ నిందితున్ని బుధవారం అరెస్ట్ చేసినట్లు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు. కర్ణాటక నుండి ఉపాధి కోసం వలస వచ్చిన కుటుంబం చిలమత్తూరు సమీపంలో పేపర్ మిల్లులో వాచ్ మెన్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అక్టోబర్ 11,12 వ వతేదీ అర్ధరాత్రి సుమారు 02.30 గంటలపుడు చిలమత్తూరు మండలము నల్లబొమ్మన పల్లి గ్రామ సమీపములోని నిర్మాణం లో ఉన్న ఓ పేపర్ మిల్స్ దగ్గరకు 6 మంది రెండు బైకుల లో వచ్చి అత్త కోడలు పై అత్యాచారం చేసిన సంఘటనలో బాధితుల ఫిర్యాదు మేరకు చిలమత్తూరు పోలీసులు కేసు నమదుచేశారు .ఈ కేసును తీవ్రంగా పరిగణించిన ఎస్పీ పోలీస్ ప్రత్యేక బృందాలు ద్వారా గాలింపు చర్యలు చేపట్టి 48 గంటల్లో ఐదుగురును అదుపులో తీసుకొని కోర్టు ముందు హాజరు పరిచారు. ఈ ఘటనలో రెండవ నిందితుడుగా ఉన్న చాకలి శ్రీనివాసులు పరారీలో ఉండగా ఈ నిందితుని కోసం జిల్లా ఎస్పీ, హిందూపురం డిఎస్పీ కేవీ మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి పరారీలో ఉన్న నిందితుని ఆచూక కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం చాకలి శ్రీనివాసులను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ వెల్లడించారు.చాకలి శ్రీనివాసులు శ్రీనాథ్ వయస్సు 20 సం.లు. తండ్రి వెంకటేశులు, కల్లూరు గ్రామము, లేపాక్షి మండలం ప్రస్తుతం నివాసం గుడ్డం, హిందుపురం టౌన్.నిందితుడిని 22 వ తేదీన పూలకుంట గ్రామ శివార్లలో అదుపులోనికి తీసుకొని అరెస్టు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. చాకలి శ్రీనివాసులు ఏ శ్రీనాథ్, ఈ కేసుతో పాటు హిందూపురం రూరల్ పోలీసు స్టేషన్ కు సంబంధించిన దోపిడీ కేసు మరియు హిందూపురం 1 టౌన్ పోలీసు స్టేషన్ కు చెందిన అక్రమ కర్ణాటక మద్యం రవాణా కేసులలో నిందితుడుగా వున్నాడు. ఇతను రేప్ కేసులు, దొంగతనం కేసుల్లో నేరస్తుడు బాధితులు నిర్భయంగా ముందుకు రండి అత్యాచార ఘటన నిందితుల నుంచి ఎవరైనా ప్రత్యక్షంగా అన్యాయానికి గురై ఉంటే జిల్లా పోలీసులను నిందితులపై ఫిర్యాదు చేసేందుకు ముందుకు వస్తే వారికి తగు న్యాయం చేస్తామని, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న, హిందూపురం డి.ఎస్.పి మహేష్ తెలిపారు. హిందూపురం ప్రాంతంలోని బిట్స్ కాలేజీ, ఇందిరమ్మ కాలనీ, గుడ్డం బ్రిడ్జెస్, గుండం చెరువు, కనుమ, చిలమత్తూరు, లయోలా కాలేజీ, రైల్వే ట్రాక్ హిందూపురం, టేకులోడు, ఆటోనగర్ ప్రాంతాలలో గతంలో ఈ నిందితులు నేరాలకు పాల్పడుతూ ఆ ప్రాంతాలలో వెళ్లే వారిని బెదిరించిఅక్రమంగా డబ్బులు వసూలు చేయడంతో పాటు పలు నేరాలకు పాల్పడ్డారని, ఇలాంటి సంఘటనలో ఎవరైనా బాధితులు ఉంటే పోలీసులను సంప్రదిస్తే న్యాయం చేస్తామన్నారు.

## సైబర్ నేరగాళ్లతో జరభద్రం – ఎస్సై బాల నరసింహులు

**హొళగుంద అక్టోబర్ 23 సూర్య న్యూస్:** మండలంలోని పలు గ్రామాలలోని ప్రజలు సైబర్ నేరగాళ్లతో భద్రంగా ఉండాలని హొళగుంద ఎస్సై ఎస్.బాల నరసింహులు



అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని బీజీహళ్లి గ్రామాన్ని ఆయన సందర్శించి ప్రజలకు సైబర్ నేరాలు మరియు విద్య యొక్క ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలను చదువుకు దూరంగా కాకుండా విధ్యనభ్యసించేలా చర్యలు చేపట్టాలన్నారు.ఎందుకంటే ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా ఉంటే నేరాలు కాకుండా తమను తాము రక్షించుకోవటంతో పాటు ఇతరులను కూడా రక్షించవచ్చునని అన్నారు. అంతేకాకుండా ట్రాఫిక్ నియమాలను సైతం పాటించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజి.హళ్ళి గ్రామస్తులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

**అనుమతులు లేకుండా బాణాసంచాలను విక్రయించరాదు...** రానున్న దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచాల విక్రతలు అనుమతులు లేకుండా టపాసులను విక్రయించరాదని హొళగుంద ఎస్సై బాల నరసింహులు హెచ్చరించారు. అంతేకాకుండా అనుమతులు లేకుండా ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా టపాసులను విక్రయించినట్లు తెలిస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని అన్నారు.

# రీ -సర్వే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**జె.సి.అభిషేక్ కుమార్**

**పుట్టపర్తి :** జిల్లాలో జరుగుతున్న రీ -సర్వే గ్రామసభల్లోరైతులకుఉన్న అభ్యం తరాలను స్వీకరించి సమస్యలను పరిష్కరిం చాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ద్వారా ఆర్డీ వోలు, మండల తాసిల్దారులు, సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రీ-సర్వేప్రక్రియపైసమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామసభల్లో సర్వే రికార్డులపై భూ యజమానుల నుండి ఆయా భూముల కు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని స్వీకరించాల న్నారు. ప్రస్తుతం రైతుల వద్దనున్న రికార్డుల ప్రకారం కాకుండా ప్రస్తుతం ఉన్న విస్తీర్ణం సర్వే అనంతరం నమోదు చేసిన విస్తీర్ణాలను సరిచూసుకునే విధంగా రైతుల అనుమానాలను రెవెన్యూ మరియు సర్వే అధికారులు నివృత్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా గ్రామ సర్వేయర్ ద్వారా సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. కనగానపల్లి, సి.కె. పల్లి ముదిగుబ్బ తదితర మండలాల్లో సర్వేయర్ల తీరు మెరుగుపరచుకోవాలని విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన







చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి రీ సర్వే కార్యక్రమంలో సమన్వయ సహకారాలు అందించాలని ఎలాంటి తప్పిదాలకు తావివ్వకూడదని జాయింట్ కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న రీసర్వేగ్రామ సభలపై సంబంధిత ఆర్డీవోలు పర్య వేక్షించాలన్నారు గ్రామసభలు ముగిసిన వెంటనే ఫిర్యాదులను రోజువారీగా సర్వే శాఖ అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తరచూ భూ సమస్యల ఫిర్యాదులు వస్తున్నందున వీలైనంత గా రీ సర్వే ద్వారా సమస్యలు పరిష్కరిష్కరించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో 161 గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇప్పటివరకు 70 గ్రామసభలు జరిగాయని, గత వారం రోజులుగా జరిగిన గ్రామసభల్లో రెవిన్యూ శాఖకు 201, సర్వే శాఖకు 1043 దాకా ఫిర్యాదులు వచ్చినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ ,పెనుగొండ ఆర్డిఓ ఆనంద్, ధర్మవరం ఆర్డీవో మహేష్, కదిరి ఆర్డిఓ శర్మ, జిల్లా సర్వే శాఖ అధికారి విజయశాంతి బాయి తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు మీకు అండగా ఉంటాం

**బిజెపి నాయకుడి మాతృమూర్తి మృతితో ఆ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**





**పుట్టపర్తి :** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఏనుము లపల్లి లో బిజెపి నాయకులు సూర్య నారాయణ (సూరి) మాతృ మూర్తి వసుంధర (76)మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న బుధవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు .మృతురాలు వసుంధర భౌతికాయానికి పూల మాలవేసి నివాళులర్పించారు. శోకసంద్రంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. తల్లితో సమానురాలైన వసుందరమ్మ లేని లోటు ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ**

**అనంతపురం,** రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ కోరారు. రైల్వే సమస్యలపై సికింద్రాబాద్, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ని మర్యాదపూర్వకంగా కలిసి రైల్వే సమస్యల



పరిష్కారానికి కృషి చేయాలని అనంతపురం పార్లమెం ట్ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బెంగళూరు ప్యాసింజర్ ని అనంతపురం వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు వచ్చిన కాపీని కూడా అందజేయడం జరిగింది. రైల్వే జనరల్ మేనేజర్ అతి త్వరలో ప్రారంభిస్తామని ఎంపీకి తెలియజేశారు. రాజధాని ఎక్స్ప్రెస్ ను అనంతపురం స్టేషన్ నందు నిలుపుదలకు చేయుటకు ఎప్పుడు చేస్తున్నారని రైల్వే జీఎంని అడిగి తెలుసుకున్నారు. ఇందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని రైల్వే జనరల్ మేనేజర్ ని కోరి ఉన్నారు. అనంతపురం రైల్వేస్టేషన్లోని లిఫ్ట్ పనులను పూర్తి చేయాలని ఎంపీ తెలియజేశారు. అలాగే అనంతపురం రైల్వేస్టేషన్ డెవలప్మెంట్ ఆక్టివిటీస్ పై త్వరగా చర్యలు తీసుకోవాలని, పనులు పూర్తి చేయాలని కోరారు. కిసాన్ రైల్ ను ప్రారంభించాలని కోరారు. గతంలో ఇచ్చినటువంటి అనేక రైల్వే సమస్యలను సౌత్ సెంట్రల్ రైల్వే, జనరల్ మేనేజర్ దృష్టికి అనంతపురం ఎంపీ తీసుకెళ్లి, తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

## అనంత డివిజన్ లో ముగిసిన
# అంగన్వాడీ ఇంటర్వ్యూలు

**జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రశాంతంగా ఇంటర్వ్యూలు**

**49 పోస్టులకు 161 దరఖాస్తులు... 139 మంది హాజరు.. 22 మంది గైర్హాజరు**

**అనంతపురం :** అనంతపురం రెవెన్యూ డివిజన్లోని ఆరు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని మొత్తం 49 అంగన్వాడీ పోస్టులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశాల మేరకు నగరంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఐసీడీఎస్ పీడీ డాక్టర్ బళ్లారి నున్న శ్రీదేవి, ఆర్డీఓ



వసంత బాబు ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. అనంతపురం అర్బన్, అనంతపురం రూరల్, నార్పల, తాడిపత్రి, శింగనమల, ఉరవకొండ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 49 పోస్టులకుగాను 161 మంది దరఖాస్తు చేసుకున్నారు. 139 మంది ఇంటర్వ్యూకు హాజరు కాగా, 22 మంది గైర్హాజరయ్యారు. ఏడు అంగన్వాడీ మెయిన్ పోస్టులకు 43 మంది దరఖాస్తు చేసుకోగా, 37 మంది హాజరయ్యారు. ఆరుగురు రాలేదు. నాలుగు మినీ వర్కర్ పోస్టులకు 10 మంది దరఖాస్తు చేసుకోగా, అందరూ హాజరయ్యారు. 38 ఆయా పోస్టులకు 108 మంది దరఖాస్తు చేసుకోగా..92 మంది ఇంటర్వ్యూకు వచ్చారు. 16 మంది గైర్హాజరయ్యారు. అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు పరిశీలించి, వారికి ఇంటర్వ్యూ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి..పక్కాగా ఇంటర్వ్యూ ప్రక్రియ ముగించినట్లు పీడీ శ్రీదేవి తెలిపారు. సీడీపీఓలు చల్లా లలిత, ధనలక్ష్మి, సాజిదా, ఉమాశంకరమ్మ, భారతి, డిప్యూటీ డీ.ఎం.హెచ్.ఓ సుజాత పాల్గొన్నారు.

# వయోవృద్ధుల పోషణ సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

**జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**

**పుట్టపర్తి :** వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో వయోవృద్ధులు మరియు విభిన్న ప్రతిభవంతులు హిజ్రా,సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అబ్దుల్ రసూల్ తో కలిసి వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణకు సంబంధించి తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం- 2007 ఆంధ్ర ప్రదేశ్ తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంరక్షణ నియమావళి- 2011 సంబంధించి రూపొందించిన అవగాహన అంశాల ప్రచార గోడ పత్రికలను, కరపత్రాల ఫోల్డర్లను ఆవిష్కరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం ను సమర్థవంతంగా



అమలు చేయాలని సూచించారు. సీనియర్ పౌరులకు మెరుగైన వైద్య సదుపాయం ఏర్పాటు చేయాలని వృద్ధుల జీవనాన్ని ఆస్తులను సంరక్షించే సముచిత యంత్రాంగాన్ని సంస్థాగతం చేయాలని తెలిపారు. వృద్ధులు దేశానికి మూల స్తంభాలాంటి వారని సమాజంలోని ప్రతి ఒక్కరూ వారిని గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో ట్రిబ్యునల్ నిర్వహణ చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆధ్వర్యంలో అప్పిలేట్ ట్రిబ్యునల్ నిర్వహణ ఏర్పాటు చేయాలని వృద్ధాశ్రమాల ఏర్పాటు పర్యవేక్షణ నియంత్రణ ఉండాలన్నారు. జిల్లాలోని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలకు ఈ కరపత్రాలను పంపిణీ చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వయోవృద్ధుల సహాయం కోసం హెల్ప్ లైన్ నెంబర్ 1 4 5 6 7 ద్వారా వయోవృద్ధుల సమస్యలను తెలుసుకోవచ్చునని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి రసూల్ సిబ్బంది చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

**జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**

**పుట్టపర్తి :** జి ల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణ కు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ద్వారా ఎన్.హెచ్ 342 , ఎన్ హెచ్ 716 జి ,జాతీయ రహదారులు , గ్రీన్ ఫీల్డ్ బెంగళూరు కడప విజయవాడ కు సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి సేకరించిన భూమి లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఆయా మండలాల్లో జరిగిన పురోగతి పెండింగ్ పనుల పై ఆయా శాఖ అధికారులతో అడిగి తెలుసుకున్న అనంతరం జిల్లా లోని ఎన్ హెచ్ 342,( ముదిగుబ్బ- కోడూరు) 716జి- బి. కొత్తపల్లి - గోరంట్ల - హిందూపూర్ ) , 544 జీ (బెంగళూరు కడప విజయవాడ), కు సంబంధించిన అవార్డు



పాస్ చేసిన భూములకు ఎన్ హెచ్ యాక్ట్ ప్రకారం భూ సేకరణ అంశాలలో ఎలాంటి జాప్యం వహించరాదు అన్నారు. పుట్టపర్తి ,కప్పల బండ, పెడబల్లి ,గోరంట్ల, గౌని వారి పల్లి , ముత్యాల చెరువు ,కదిరి గ్రామాల్లో సమస్యలు ఉన్నందున ఆయా ఆర్డీవోలు తాసిల్దార్ లు ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత భూ లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకొని వీలైనంతత్వరగా లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లింపులు జరగాలన్నారు. ఇందులో ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తెస్తే వాటిపరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నష్టపరిహారం చెల్లింపు అంశంలో ఎప్పటికప్పుడు తగు పర్యవేక్షణ చేయాలని ఆర్డీవోలకు సూచించారు.ఈ సమావేశంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, కదిరి శర్మ పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ ధర్మవరం ఆర్డీవో మహేష్ నేషనల్ హై భూసేకరణ విభాగం ఎస్. ఎ.మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.